విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు ; 6281086394 సంప్రదించగలరు
ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665


గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 220 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 8 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 220 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 8 SUNDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్, జిల్లాల వారిగా వీరికే బాధ్యతలు, పారిశుద్ధ, తాగునీరు



అమరావతి: భారీ వర్షాలు, వరదల కారణంగా అనేక ప్రాంతాలు జలమయం అయ్యి అతలాకుతలం కావడంతో ఆ ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం సిద్ధం అయ్యింది.పారిశుద్ధ నిర్వహణ, తాగునీటి సరఫరా, సహాయక చర్యలు తదితర పనుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను పంపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి అయిన పవన్ కళ్యాణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వరద బాధిత గ్రామాల్లో చేపట్టాల్సిన సహాయ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. వరద బాధిత జిల్లాలైన గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, కాకినాడ, కోనసీమ, బాపట్ల, తూర్పుగోదావరి, ఎన్టీఆర్ జిల్లా, పల్నాడు జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వరద పీడిత ప్రాంతాల్లో తక్షణం సహాయక చర్యల పనులు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.జిల్లాల వారీగా అధికారుల బృందాలను ఏర్పాటు చేసిన డీసీఎం పవన్ కల్యాణ్ వెంటనే ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని, అన్ని పనులను దగ్గరుండి పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి వారికి ఆ బాధ్యతలు అప్పగించారు. పశ్చిమగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ కృష్ణ తేజ ఆధ్వర్యంలో మరో ఇద్దరు అధికారులు సంబంధిత పనులను పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ సూచించారు.ఏలూరు, గుంటూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం డైరెక్టర్ వైవీకే షణ్ముఖ కుమార్ ఆధ్వర్యంలో మరో ఇద్దరు అధికారులు పనులను పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు. పల్నాడు జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ అదనపు కమిషనర్ సుధాకర్ పనులను పర్యవేక్షించనున్నారు. తూర్పుగోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో ఆర్ డబ్ల్యుఎస్ ఇన్ చీఫ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మరో ఇద్దరు ఇంజనీర్లు పనులు ప్రర్యవేక్షిస్తున్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో నరేగా జాయింట్ కమిషనర్ ఎం. శివప్రసాద్ పనులు పర్యవేక్షిస్తున్నారు. కోనసీమ, బాపట్ల జిల్లాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ బాలునాయక్, మరో ఇద్దరు ఇంజనీర్లు సంబంధిత పనులను ప్రవేశించనున్నారు. ప్రభుత్వం సూచించిన పనులు కచ్చితంగా పాటించి ఆయా గ్రామాల్లో ఉన్న ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొంచెం కోలుకున్న తర్వాత ఆయా జిల్లాల్లో పర్యటిస్తారని సంబంధిత అధికారులు అంటున్నారు.

# ఆ మూడు కుటుంబాలే జమ్మూకశ్మీర్‌ను దోచుకున్నాయి: అమిత్ షా



దిల్లీ: కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్‌లో తొలి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న వేళ.. కేంద్రమంత్రి అమిత్ షా ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.జమ్మూకశ్మీర్‌ను మూడు కుటుంబాలే దోచుకున్నాయని ఆరోపించారు. ఆ ప్రాంతాన్ని అస్థిరపరిచేందుకు తీవ్రంగా యత్నిస్తుయని అన్నారు. కాంగ్రెస్ , నేషనల్ కాన్ఫరెన్స్ , పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ లను ఉద్దేశిస్తూ అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు.

**ఎవరికి లాభం..?**

వేర్పాటువాదులు, ఉగ్రవాద సానుభూతిపరులను విడుదల చేయాలని ఎన్సీ, కాంగ్రెస్ కోరుకుంటున్నాయని అమిత్ షా ఆరోపించారు. "జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు ఎన్డీయే ప్రభుత్వం చేస్తున్న కృషికి వ్యతిరేకంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడ రాళ్లు రువ్విన వారిని, ఉగ్రవాద సానుభూతిపరులను విడుదల చేయాలని ఎన్సీ, కాంగ్రెస్ కోరుకుంటున్నాయి. రాజౌరీ, పూంఛ్‌ల్లో మళ్లీ ఉగ్రవాదం విజృభించాలని వారు ప్రయత్నిస్తున్నారు. ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నవారిని జైల్లో పెట్టాం. వారు మాత్రం ఎల్‌ఓసీ క్రాస్ ట్రేడ్‌ను తిరిగి కొనసాగించాలనుకుంటున్నారు. దీనివల్ల ఎవరికి లాభం..?" అంటూ కేంద్ర మంత్రి ప్రశ్నించారు.

**అదే వారి లక్ష్యం..**

ఎన్నికలు రానున్న వేళ.. జమ్మూలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. పీడీపీతో కలిసి ఎన్సీ, కాంగ్రెస్ కూటమి ఈ ప్రాంతాన్ని ఉగ్రవాద మంటల్లోకి నెట్టేందుకు ప్రయత్నించిందని ఆరోపించారు. "ఆ మూడు కుటుంబాలే జమ్మూకశ్మీర్‌ను దోచుకున్నాయి. ప్రజల హక్కులను కాలరాయడమే లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఆ కూటమి ఒకవేళ అధికారంలోకి వస్తే.. ఉగ్రవాదం మళ్లీ విజృంభిస్తుంది. భాజపా అధికారంలో ఉంటే టెర్రరిజాన్ని నాశనం చేస్తుంది. ఉగ్రవాదం అంతమయ్యేవరకు పాకిస్థాన్‌తో చర్చలు ఉండవు" అని మరోసారి పునరుద్ఘాటించారు.

**రాష్ట్ర హోదా ఖాయం..**

భాజపా అధికారంలోకి వస్తే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని షా పేర్కొన్నారు. "రాష్ట్ర హోదా హామీలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అలా చేసే అధికారం రాహుల్‌గాంధీకి ఉందా..?ఎన్నికల ముందు ఏ శక్తీ కూడా స్వయంప్రతిపత్తి గురించి మాట్లాడదు" అని అన్నారు.

# ఏపీలో వరద నష్టం రూ.6,882 కోట్లు.. ప్రాథమిక నివేదిక సిద్ధం



అమరావతి: ఏపీలో భారీ వర్షాలు, వరదల కారణంగా రూ.6,882 కోట్ల నష్టం వాటిల్లినట్టు ప్రభుత్వం ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. ఈ మేరకు ప్రాథమిక నివేదికను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపనుంది." ఆర్‌అండ్‌బీకి రూ.2,164.5 కోట్లు, నీటివనరుల శాఖకు రూ.1568.5 కోట్లు, పురపాలకశాఖకు రూ.1,160 కోట్లు, రెవెన్యూశాఖకు రూ.750 కోట్లు, విద్యుత్‌శాఖకు రూ.481 కోట్లు, వ్యవసాయశాఖకు రూ.301 కోట్లు, పంచాయతీ రోడ్లకు రూ.167.5 కోట్లు, మత్స్యశాఖకు రూ.157.86 కోట్లు, గ్రామీణ నీటిసరఫరాకు రూ.75.5 కోట్లు, ఉద్యానశాఖకు 39.9 కోట్లు, పశుసంవర్ధకశాఖకు రూ.11.5 కోట్లు, అగ్నిమాపకశాఖకు రూ.2 కోట్లు" నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ రాష్ట్రంలో పర్యటించి వరద నష్టాన్ని పరిశీలించారు.

# సాధారణ వ్యక్తి.. ప్రధాని అయ్యే అవకాశం ఒక్క భాజపాలోనే: జేపీ నడ్డా



దిల్లీ: భాజపా జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. వివిధ పార్టీలు వంశ రాజకీయాలకు పాల్పడుతున్నాయని.. ఇందుకు తమ పార్టీ వ్యతిరేకమని అన్నారు.సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ప్రధాని అయ్యే అవకాశం ఒక్క భాజపాలోనే ఉంటుందని పేర్కొన్నారు."ప్రస్తుతం దేశంలోని చాలా పార్టీలు వంశ రాజకీయాలు చేస్తున్నాయి. లేదంటే కొన్ని వర్గాల వారికే ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ సంప్రదాయానికి మా పార్టీ విరుద్ధం. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తులు కూడా దేశానికి ప్రధాని కాగల ఏకైక పార్టీ భాజపా. మా పార్టీలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు ఉన్నాయి. అందుకు ప్రధాని మోదీయే ఉదాహరణ. ఇతర పార్టీల్లో అయితే.. ఒక వ్యక్తి ఉన్నత స్థాయికి చేరాలంటే గొప్ప కుటుంబం లేదా ఉన్నత వర్గానికి చెందినవాడై ఉండాలి. అప్పుడే వారు జాతీయాధ్యక్షులు లేదా ఉన్నత పదవులు చేపడ తారు" అంటూ నడ్డా తీవ్ర ఆరోపణలు గుప్పించారు. "మండల, జిల్లా, జాతీయ అధ్యక్షుడు ఇలా ప్రధాని స్థాయి వరకు భాజపాలో సమాన అవకాశాలు ఉంటాయి. అందుకోసం ఉన్నత వర్గానికి చెందని వారై ఉండాల్సిన అవసరం లేదు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలున్న పార్టీ మాది. ఇప్పటివరకు పేదల కోసం ఎన్డీయే నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తోంది. వారి కోసం పీఎం ఆవాస్ యోజన పథకం కింద ఇళ్లు నిర్మించింది" అని పేర్కొన్నారు. భాజపా ఆన్‌లైన్ మెంబర్‌షిప్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పార్టీలో సమాన హక్కుల గురించి మాట్లాడారు.

# ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లకు పూర్తయిన మరమ్మతులు




విజయవాడ: నగరంలోని ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్ల మరమ్మతులు పూర్తి చేశారు. 67, 69వ గేట్ల వద్ద దెబ్బతిన్న కౌంటర్ వెయిట్‌లను విజయవంతంగా అమర్చారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా రెండు రోజుల్లోనే ఇంజినీర్లు, సిబ్బంది గేట్ల మరమ్మతు పనులు పూర్తి చేశారు.నదిలో లక్షన్నర క్యూసెక్కుల నీరు ప్రవహిస్తున్నా సాహసోపేతంగా పనిచేసి గేట్లు అమర్చారు. నిపుణుడు కన్నయ్యనాయుడు పర్యవేక్షణలో ఈ పనులు చేశారు. కీలక ఘట్టం పూర్తి కావడంతో అడ్డుగా ఉన్న పడవల తొలగింపుపై అధికారుల దృష్టి సారించారు.ఇటీవల ప్రకాశం బ్యారేజికి చేరిన వరద ఉధృతికి పడవలు(బోట్లు) వచ్చి గేట్లకు అడ్డుతగిలిన విషయం తెలిసిందే. దానిలో ఒకటి కౌంటర్ వెయిట్‌ను ఢీకొనడంతో విరిగిపోయింది. 67, 68, 69 గేట్లకు రెండు బోట్లు అడ్డు పడటంతో ఆ గేట్ల నుంచి దిగువకు నీటి ప్రవాహం సక్రమంగా జరగలేదు. దీంతో అధికారులు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి.. తాజాగా పూర్తి చేశారు.

**చీకటిపడేలోగా వారిని పునరావాస శిబిరాలకు తరలించండి: విజయవాడ కలెక్టర్**

నగరంలో ఎడతెరిపిలేని వర్షం కారణంగా సహాయక చర్యలకు ఆటంకమేర్పడుతోంది. జక్కంపూడి కాలనీ, అంబాపురం వెళ్లే మార్గం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నాయి.ఎన్టీఆర్ జిల్లా అధికారులతో కలెక్టర్ సృజన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలపై అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల పల్లపు ప్రాంతాల్లోకి మళ్లీ వరదనీరు చేరే అవకాశముందన్నారు. పల్లపు ప్రాంతాల్లోని వారిని చీకటిపడేలోగా పునరావాస శిబిరాలకు తరలించాలని సూచించారు. అక్కడ ఆహారం, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు.

# ఆరు రోజులుగా నిద్రాహారాలు మాని బుడమేరు గట్టుపైనే ఉన్నాం: మంత్రి నిమ్మల

విజయవాడ: భారీ వర్షాల కారణంగా బుడమేరుకు పడిన మూడు గండ్లను విజయవంతంగా పూడ్చగలిగామని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఆరు రోజులుగా నిద్రాహారాలు మాని బుడమేరు గట్టుపైనే ఉన్నామన్నారు.రెండో దశలో వరదనీరు పెరిగినా తట్టుకునేలా మంత్రి నారా లోకేశ్ సూచన మేరకు గట్లు ఎత్తు పెంచే పనులు చేపట్టామని వివరించారు.వర్షాలు పడి ఆకస్మిక వరద వచ్చినా తట్టుకునేలా బుడమేరు గట్లను బలోపేతం చేస్తున్నామన్నారు. వారం రోజులుగా పంట పొలాలు చెరువులను తలపించాయి, గండ్లు పూడ్చడంతో పొలాలు బయటపడుతున్నాయన్నారు. బుడమేరు పరివాహక ప్రాంతంలో మళ్లీ వర్షాలు పడి ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్న మంత్రి.. 8వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చే అవకాశం ఉందన్నారు.గండ్లు పూడ్చివేతతో విజయవాడ దిగువ ప్రాంతాలకు బుడమేరు వరద నీరు ఆగిపోయిందన్నారు. జక్కంపూడి, సింగ్ నగర్, నిడమానూరు వరకు నిలిచిపోయిన నీటిని కొల్లేరుకు పంపేలా చర్యలు చేపట్టనున్నట్టు నిమ్మల తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో పూర్తిగా నీరు వెళ్లిపోయేలా చర్యలు చేపట్టామన్నారు.



# విశాఖ నుంచి కొత్తగా మరిన్ని విమాన సర్వీసులు





విశాఖపట్నం: అంధ్రప్రదేశ్ ఎయిర్ ట్రావెలర్స్ అసోసియేషన్ కృషి వల్ల ఇండిగో ఎయిర్‌లైన్స్ విశాఖ నుంచి కొత్తగా 4 విమాన సర్వీసులను నడపనుంది. ఈ నెలలో ఒకటి, వచ్చే నెలలో మూడు చొప్పున కొత్త సర్వీసులను ప్రారంభించనుంది.సెప్టెంబరు 21న ఉదయం 9 గంటలకు విశాఖ-హైదరాబాద్ సర్వీసు ప్రారంభం కానుంది. ఆ తర్వాత అక్టోబర్ 27న విశాఖ-విజయవాడ సర్వీసును ప్రారంభించనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9.15 గంటలకు విశాఖ నుంచి విమానం బయలుదేరనుంది. అదే రోజున విశాఖ-హైదరాబాద్ సర్వీసును కూడా ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు ఈ విమానం విశాఖ నుంచి బయలుదేరుతుంది. మరోవైపు విశాఖ-అహ్మదాబాద్‌కు వారానికి మూడు రోజుల కొత్త సర్వీసు నడపనున్నట్లు ఏపీ ఏటీఏ ఇన్‌ఛార్జిలు కుమార్ రాజా, డీఎస్ వర్మ, ఓం నరేశ్‌కుమార్ తెలిపారు.

# చంద్రబాబును కలిసిన పవన్.. సీఎం సహాయనిధికి రూ.కోటి చెక్కు అందజేత



విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విజయవాడ కలెక్టరేట్‌లో కలిశారు. సీఎం సహాయనిధికి రూ.కోటి చెక్కును అందజేశారు.ఈక్రమంలో పవన్ కల్యాణ్ ఆరోగ్యం గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల పవన్ స్వల్ప అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే.వరద బాధితుల సహాయార్థం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇటీవల భారీ విరాళం ప్రకటించారు. వరద ప్రభావంతో దెబ్బతిన్న ఏపీలోని 400 పంచాయతీలకు ఒక్కోదానికి రూ.లక్ష చొప్పున రూ.4 కోట్ల సొంత నిధులను విరాళంగా ఇస్తానని వెల్లడించారు. ఆ సొమ్మును నేరుగా ఆయా పంచాయతీల బ్యాంకు ఖాతాలకు జమ చేస్తానన్నారు. ఏపీ సీఎం సహాయనిధికి రూ.కోటి విరాళం, తెలంగాణ సీఎం సహాయనిధికి రూ.కోటి ఇస్తానని వెల్లడించారు.

# ఏపీలో రానున్న మూడు రోజులపాటు భారీ వర్షాలు..!




విశాఖ: మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ ఒడిశా, పశ్చిమ బంగ, బంగ్లాదేశ్ తీరాల్లో సోమవారం నాటికి వాయుగుండంగా మారనుంది.ఆ తర్వాత మూడు రోజుల్లో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ ఉత్తర ఒడిశా, ఝార్కండ్, ఉత్తర ఛత్తీస్ గఢ్ మీదుగా ప్రయాణించే అవకాశముంది. దీని ప్రభావంతో శనివారం ఉత్తర కోస్తాలో భారీ వర్షాలు, ఆది, సోమవారాల్లో కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని భావిస్తున్నారు.శనివారం ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని చోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఆదివారం ఏలూరు, అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. డా బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, కృష్ణా జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు.. గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు.

# ఎడిటోరియల్

## బుల్‌డోజర్ సంస్కృతికి కళ్లెం!

గత కొన్నేళ్లుగా బుల్‌డోజర్లతో చెలరేగుతున్న రాష్ట్ర ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం చీవాట్లు పెట్టడం ఆహ్వానించదగ్గ పరిణామం. ఈ చీడను వదల్చడానికి ఏం చేయాలో ప్రతిపాదనలివ్వాలంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించటంతోపాటు వాటి ఆధారంగా దేశవ్యాప్తంగా అమలయ్యేలా ప్రామాణిక మార్గదర్శకాలను రూపొందిస్తామని కూడా తెలిపింది.ఎక్కడైనా అడ్డదారులు పనికిరావు. పైగా చట్టబద్ధ పాలనకు ఆ ధోరణులు చేటు తెస్తాయి. కంచే చేను మేసినట్టు పాలకులే తోడేళ్లయితే ఇక సాధారణ పౌరులకు రక్షణ ఎక్కడుంటుంది?దేశంలో ఈ విష సంస్కృతికి బీజం వేసినవారు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయన్ను చూసి మొదట మధ్యప్రదేశ్ ప్రభుత్వం, ఆనక రాజస్థాన్‌లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, మహారాష్ట్రలో ఆనాటి శివసేన–కాంగ్రెస్–ఎన్సీపీల కూటమి ప్రభుత్వం ఇష్టానుసారం చెలరేగి అనుమానితులుగా నిందితులుగా ఉన్నవారి ఇళ్లు, దుకాణాలు నేలమట్టం చేశాయి. హైదరాబాద్‌లో నీటి వనరులకు సమీపంలో, డ్రెయినేజిలకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను కూల్చేయటానికి 'హైడ్రా' ఏర్పాటైంది. తెలంగాణలోని ఒకటి రెండు జిల్లాల్లో కూడా అధికారులు కూల్చివేతలు సాగించారు.తమకు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా కూల్చేశారన్న ఫిర్యాదులొచ్చాయి.ఈవీఎం సర్కారుగా అందరితో ఛీకొట్టించు కుంటున్న ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్డీయే ప్రభుత్వం అధికారం వచ్చిరాగానే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను కూల్చేయాలని చూసింది. హత్యలు, హత్యాయత్నాలు సరేసరి. తమకు ఓటేయ లేదన్న కక్షతో పేదజనం ఇళ్లపై బుల్‌డోజర్లు నడిపింది. ఈ దుశ్చర్యలో ఒక మాజీ సైనికుడి ఇల్లు సైతం నేలకూలింది. ఏ చట్ట నిబంధనల ప్రకారం ప్రభుత్వాలు ఈ హేయమైన పనులకు పాల్పడుతున్నాయి? హత్యలతోనూ, బుల్‌డోజర్లతోనూ ప్రజానీకంలో భయోత్పాతం సృష్టించి ఎల్లకాలమూ అధికారంలో కొనసాగవచ్చని పాలకులు భావిస్తున్నట్టు కనబడుతోంది.దీన్ని సాగనీయకూడదు.బుల్‌డోజర్ మార్క్ అకృత్యాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఎంత ఆగ్రహం వ్యక్తం చేసిందంటే... 'నిందితులు, అనుమానితులని ముద్రపడిన వారి విషయంలో మాత్రమే కాదు. ఆఖరికి నేరస్తులుగా నిర్ధారణ అయి శిక్షపడినవారి విషయంలో సైతం చట్ట నిబంధనల ప్రకారమే వ్యవహరించి తీరాలి' అని నిర్దేశించింది. చట్టబద్ధ పాలన ఎంతటి గురుతర బాధ్యతో చెప్పడానికి ఇది చాలదా? గోవధ కేసులో నిందితుడనో, అనుమానితుడనో భావించిన వ్యక్తిపై కక్ష తీర్చుకోవటానికి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటిచోట్ల ఇళ్లు, దుకాణాలూ నేలమట్టం చేసిన సందర్భాలు అనేకానేకం.ఈ పని చేశాక ఆ ఇల్లు లేదా దుకాణం నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిందనో, అక్రమంగా ఆక్రమించుకుని కట్టారనో, ఎప్పుడో నోటీసులు జారీచేశామనో అధికారులు సాకులు చెబుతున్నారు. అధికారుల్లో కొందరు ప్రబుద్ధులు ఏదో ఘనకార్యం చేశామన్నట్టు విందులు కూడా చేసుకుంటు న్నారు. బాధితులు అవతలి మతస్తులైనప్పుడు కొందరు బాగా అయిందనుకుంటున్నారు. ఇది ప్రమాదకరమైన పోకడ. సమాజంలో ప్రతీకారేచ్ఛను పెంచి పోషించే దుశ్చర్య. ఇప్పుడున్న నాగరిక సమాజం ఎన్నో దశలను దాటుకుని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒక వ్యవస్థను ఏర్పర్చుకుంది.తప్పుడు వాగ్దానాలతోనో, కండబలంతోనో, ఈవీఎంలను ఏమార్చటం ద్వారానో అధికారాన్ని కైవసం చేసుకుని కేవలం అయిదేళ్లపాటు అధికారంలో ఉండటానికి వచ్చిన రాజకీయపక్షాలు ఎన్నో అగడ్తలను దాటుకుని వచ్చిన ఒక ప్రజాస్వామిక అమరికను ధ్వంసం చేయటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సాగనీయ కూడదు. నిజానికి ఈ విషయంలో ఎంతో ఆలస్యం జరిగింది. ఎవరో న్యాయస్థానానికి ఫిర్యాదు చేయాలని, పిటిషన్ దాఖలయ్యాక నోటీసులు జారీచేసి చర్యలకు ఉపక్రమించవచ్చని అనుకోవటంవల్ల ఇలాంటి దుశ్చర్యలూ, వాటి దుష్పరిణామాలు సాగి పోతున్నాయి. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పోతున్నాయి.న్యాయస్థానాలు మీడియా కథనాలనే పిటిషన్‌లుగా స్వీకరించి ప్రభుత్వాలను దారికి తెచ్చినసందర్భాలున్నాయి. ఆ క్రియాశీలత మళ్లీ అమల్లోకి రావాల్సిన అవసరం ఉంది. ఎందుకంటేఅందరూ న్యాయస్థానాలను ఆశ్రయించలేరు. వారికి ఆ స్థోమత ఉండకపోవచ్చు. కనుకనే న్యాయస్థానాలు తమంత తాము పట్టించుకోక తప్పదు. ప్రామాణికమైన మార్గదర్శకాలు రూపొందించాలన్న సుప్రీంకోర్టు ధర్మాసనం నిర్ణయం హర్షించదగ్గదే. కానీ చర్మం మందం ప్రభుత్వాలు వీటికి తలొగ్గుతాయా? ఆమధ్య ఢిల్లీ హైకోర్టు అక్కడి అధికారులకు చేసిన సూచనలు ఈ సందర్భంగా గమనించదగ్గవి.వేకువజామునగానీ, సాయంసంధ్యా సమయం ముగిశాకగానీ ఎట్టి పరిస్థితుల్లోనూ బుల్‌డోజర్లు ప్రయోగించరాదని తెలిపింది. ముందుగా తగిన నోటీసులిచ్చి ప్రత్యామ్నాయ ఆవాసం చూపించేవరకూ అసలు కూల్చివేతలుండకూడదని చెప్పింది. కానీ ఆ తర్వాత కూడా అధికారులు దారికొచ్చిన దాఖలాలు లేవు. అందువల్లే మార్గదర్శకాలు రూపొందించేటపుడు కేవలం ఎలాంటి నిబంధనలు పాటించాలో చెప్పడం మాత్రమేకాక అసలు కూలగొట్టాల్సినంత ఆవశ్యకత ఎందుకేర్పడిందో నమోదుచేసే ఏర్పాటుండాలి. అధికారులకు జవాబు దారీతనాన్ని నిర్ణయించాలి.ప్రక్రియ సరిగా పాటించని సందర్భాల్లో కోర్టు ధిక్కార నేరంకింద కఠిన చర్యలుంటాయని చెప్పాలి. రాజకీయ కక్షతో, దురుద్దేశాలతో విధ్వంసానికి పూనుకున్న ఉదంతాల్లో వెంటవెంటనే చర్యలుండేలా చూడాలి. అన్నిటికన్నా ముఖ్యం–సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చే తీర్పులు, సూచనల స్ఫూర్తి కింది కోర్టులకు సైతం అందాలి. అలా అయినప్పుడే చట్టబద్ధ పాలనకు మార్గం ఏర్పడుతుంది.

# చెన్నూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాలు

- ప్రతి ఊరు ప్రతి వీధి వినాయక విగ్రహాల ఏర్పాటు
- చెన్నూరులో వినాయక చవితి నాడే కొన్ని విగ్రహాలు పెన్నా నదిలో నిమగ్నం







చెన్నూరు, రాయల్ జర్నలిజం,సెప్టెంబర్,8: చెన్నూరు మండల వ్యాప్తంగా శనివారం వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు సాంప్రదాయ పద్ధతుల్లో ఘనంగా జరుపుకున్నారు. రెండు రోజులు ముందు నుంచి వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి కమిటీలుగా ఏర్పడి చక్కటి పందిర్లు వేసి రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి తీర్చిదిద్దారు. మండల కేంద్రమైన చెన్నూరులో ప్రతి వీధిలోను వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. చెన్నూరు. కొండపేట. దవళతాపురం. కనుపర్తి. బలసింగాయపల్లి. రామనపల్లి. ఓబులంపల్లి. కొక్కరాయపల్లి. శివాల పల్లి. ముల్లపల్లి. రాచినాయిపల్లి. చిన్న మాస్ పల్లి. శాటిలైట్ సిటీ. ఉప్పరపల్లి. దుగ్గనపల్లి. బుడ్డాయిపల్లి గ్రామాల్లో వినాయక విగ్రహాలను నెలకొల్పారు. వినాయక ఉత్సవాలను నేటి నుంచి మూడు రోజులు పాటు ఐదు రోజులు పాటు నిర్వహించేందుకు అనేకచోట్ల కమిటీలుగా ఏర్పడి ఉత్సవాలను జరుపుతున్నారు. వినాయక చవితి పర్వదినం కావడంతో ఉదయం అరగంట నుంచి ఆయా ప్రాంతాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాల పూజలు నిర్వహించేందుకు వేద పండితులు పిలిపించి పూజలు నిర్వహించారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసిన చోట

ఆయా కమిటీ నిర్వాహకులు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా శనివారం ఉదయం నుంచి ప్రతి ఇంటిలోనూ వినాయకుడు కొలువు తీరున్నాడు భక్తిశ్రద్ధలతో కుటుంబ సభ్యులు వినాయకునికి పూజలు నిర్వహించారు. చెన్నూరు కొత్త రోడ్డులోని చెన్నూరు బిర్యాని సెంటర్ వద్ద నిర్వాహకుడు శివరాం ఆధ్వర్యంలో ఉదయం వినాయకుని కిపూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.వినాయక చవితి రోజున సాయంత్రం నాలుగు గంటల నుంచి చెన్నూరు ప్రాంతంలో పలుచోట్ల నెలకొల్పిన వినాయక విగ్రహాలను సాయంత్రం ఐదు గంటల నుంచి డపులు వాయిస్తూ రంగులు వెదజల్లుకుంటూ బాణాసంచా పేలుస్తూ వినాయక విగ్రహాలను చెన్నూరు పెన్నా నది హైవే బ్రిడ్జి నుంచి పెన్నా నదిలో నిమగ్నం చేశారు. చెన్నూరు మండల వ్యాప్తంగా వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెన్నూరు హైవే వంతెన వద్ద నిమగ్నం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన పైనుంచి విగ్రహాల నిమజ్జనం చేసే ప్రాంతాన్ని పరిశీలించారు. మూడు రోజులు పాటు ఐదు రోజుల పాటు జరిగే వినాయక ఉత్సవాలు అంత దృష్టిలో పెట్టుకొని సీఐ పురుషోత్తం రాజు పోలీస్ సిబ్బందితో నిగా పెట్టారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 7 : వినాయక చవితి సందర్భంగా శనివారం భక్తులకు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో రథం బజార్ సెంటర్ లోని కన్యకాపరమేశ్వరి అమ్మవారి కాంప్లెక్స్ వద్ద , దాత కొత్త ఆంజనేయ వరప్రసాద్ సౌజన్యంతో సుమారు వెయ్యి మందికి పైగా భక్తులకు మట్టి వినాయకుని ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ బాపట్ల సెక్రటరీ వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ..... వినాయక చవితి పండుగ రోజు ఈ విఘ్నేశ్వరుని పూజించిన వారికి విఘ్నాలు తొలగిపోయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో సంపూర్ణ ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షిస్తూ పట్టణ ప్రజలకు మరియు రోటరీ సభ్యులు అందరికీ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. మట్టి గణపతిని పూజించండి– పర్యావరణాన్ని పరిరక్షించండి అనే నినాదంతో మట్టి గణపతి ప్రతిమలను రోటరీ క్లబ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ దాత కొత్త ఆంజనేయ ప్రసాదు, సీనియర్ రోటరీ సభ్యులు బుర్లె రామ సుబ్బారావు, శంకర్ శెట్టి రమేష్ బాబు, ఎం సుధీర్ కుమార్, కోళ్ళపూడి సురేష్, శివరామకృష్ణ, తటవర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ దాత కుప్పాలకు మేము ఎప్పటికీ రుణపడి ఉంటాం

## ఆకురోపల్లె ఎస్సీ కాలనీ వాసులు



(సిద్దవటం) రాయల్ జర్నలిజం ప్రతినిధి సెప్టెంబర్7: సిద్ధవటం మండలం కడప చెన్నై రహదారి ఆకు రోపల్లె ఎస్సీ కాలనీలో వినాయక చవితి పండగ సందర్భంగా 20000/ రూపాయల వ్యవధితో వినాయక చవితి వేడుకల్లో భాగంగా గణేష్ విగ్రహం రాష్ట్ర పంచాయతీ ఛాంబర్ ఆర్గనైజర్ సెక్రెటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య విగ్రహం సమర్పించినట్లు కాలనీవాసులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా ఆ ప్రాంతవాసులు మాట్లాడుతూ ప్రతి ఏటా జరిగే వినాయక ఉత్సవాల్లో భాగంగా 3 రోజులు కార్యక్రమాలు ఉంటాయని అడిగిన వెంటనే మాకు అన్ని విధాలుగా సమర్పిస్తున్న కుప్పాల వెంకటసుబ్బయ్య కు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎప్పటికీ ఆయనకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని ప్రతి కార్యక్రమంలో మాకు ఆయన సహకారం మరవలేనిది అని అన్నారు

# జిల్లా ఎస్పి ప్రదాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన విఘ్నేశ్వరుని పూజలు

## కుటుంబ సమేతంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం (బాపట్ల ) సెప్టెంబర్ 7 : జిల్లా పోలీసులు అందరూ కలిసి స్థానిక ఏఆర్ కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసినారు. సెప్టెంబర్ 7న శనివారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ శ్రీ తుషార్ డూడి కుటుంబ సమేతంగా పాల్గొని వినాయక విగ్రహం వద్ద వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ ఈ విధంగా పండుగలను ఒక కుటుంబ వాతావరణంలో జరుపుకోవడం ద్వారా పోలీస్ సిబ్బంది మధ్య స్నేహబావం, ఐక్యత పెంపొందుతుందని పేర్కొన్నారు. అలాగే, ప్రజల రక్షణ కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పండుగలను ఉత్సాహభరితంగా జరుపుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు అవసరమని తెలిపారు. వినాయక చవితి వంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాల ప్రతీకలుగా ఉ





ంటాయన్నారు. ఆపదలు తొలగించి సకల శుభాలు ఆ గణనాథుడు ప్రతి ఒక్కరికి కలగజేయాలని ఆకాంక్షించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు వినాయక చవితి ఉత్సవ వేడుకలు జరుపుకోవాలన్నారు. జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలన్నారు. జిల్లాలో వినాయక చవితి పందిర్లు/మండపాల ఏర్పాటు చేసుకున్న ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్ వారి సూచనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎక్కడైనా ఏవైనా అవాంచనీయ ఘటనలు తలెత్తితే డయల్ 100, 112 నెంబర్లకు కాల్ చేయాలని, (లేదా) స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ పూజా కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.అర్ డి.ఎస్.పి ఏస్.చంద్రమోహన్, ఆర్‌ఐలు మౌలుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొని, వినాయకునికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించినారు.

# ఘనంగా గణేష్ ఉత్సవాల వేడుకలు

## 70 వేల రూపాయలతో గణేష్ విగ్రహాలు ఉత్సవాలకు సమర్పించిన పిడుగు ఎల్లారెడ్డి



(సిద్ధవటం) రాయల్ జర్నలిజం సెప్టెంబర్7 : సిద్ధవటం మండల పరిధిలోని నే క నా పురం గ్రామపంచాయతీలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా పిడుగు ఎల్లారెడ్డి ధర్మపత్ని అరుణ కుటుంబ సభ్యులు 3 గణేష్ విగ్రహాలను ఉత్సవాలకు మంజూరు చేశారు గ్రామంలోని ఎస్సీ ఎస్టీ కాలనీలకు మరియు గ్రామంలోకి వారి కుటుంబ సభ్యులు మంజూరు చేశారు ఈ సందర్భంగా పిడుగు ఎల్లారెడ్డి మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజులు అన్నప్రసాదాలు ఏర్పాటు చేస్తున్నానని ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భగవంతుడు గ్రామంలోని అన్ని కుటుంబాలకు ఆయన ఆశీర్వాదం ఉండాలని అన్నారు కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు


# ప్రజలకు విఘ్నాలు తొలగి విజయాలు సాధించాలి

ఏలూరు : రాష్ట్ర ప్రజలకు విఘ్నాలు తొలగి అందరూ విజయాలు సాధించాలని నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అన్నారు. వినాయక చవితి సందర్భంగా స్థానిక ఎస్ఎమ్ఆర్ నగర్ లో కాలనీవాసుల సమక్షంలో మేయర్ నూర్జహాన్ – ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులు వినాయక చవితి మండపంలో విగ్నేశ్వరుని పూజా కార్యక్రమాలు శనివారం ఉదయం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ముందుగా నగర ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఎంతో ఘనంగా నిర్వహించే తొలి పండుగ వినాయక చవితి పండుగ అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా ఎస్ ఎం ఆర్ నగర్ లో కాలనీవాసులు సమక్షంలో పిల్లలు,పెద్దలు అందరం కలిసి విగ్నేశ్వరుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రజలంద రికీ విఘ్నాలు తొలగిపోయి శాంతి సుఖసం తోషాలతో సుభిక్షంగా ఉండాలని మేయర్ నూర్జహాన్ అన్నారు. వరదల ప్రళయంలో చిక్కుకున్న విజయవాడ ప్రజలు త్వరగా ఆ విపత్తు నుండి కోలుకొని యధాస్థితికి రావాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలనుండి రాష్ట్రాన్ని కాపాడాలని విగ్నేశ్వరుని కోరుకు న్నామన్నారు. ఎన్ని విపత్తులు సంభవించిన వాటిని తట్టుకొని ప్రజలను రక్షించే శక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కి ఆ విగ్నేశ్వరుడు ప్రసాదించాలని ఆమె అన్నారు. శాసనసభ్యులు బడేటి చంటి ఆధ్వర్యంలో నగరం మరింత అభివృద్ధి చెందాలని విగ్నేశ్వరుని ప్రార్థించామని మేయర్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. నగర ప్రజలకు మరింత సేవలు చేసే శక్తిని ఇవ్వాలని విఘ్నేశ్వరుని మేయర్ దంపతులు మొక్కుకున్నారు. పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొనగా ఈ పూజ కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని మేయర్ నూర్జహాన్ పెదబాబు దంపతులు అన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ పెద్దలు ఏ వెంకటరమణ, సిహెచ్ శ్రీనివాస్, పి నాగప్రసాద్, బి వెంకట రాజు, రాంబాబు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరుల ఆధ్వర్యంలో విఘ్నేశ్వరుని పూజలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) సెప్టెంబర్ 7 : వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బాపట్ల నియోజకవర్గ మీడియా మిత్రుల ఆధ్వర్యంలో శనివారం వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మట్టి వినాయకుడిని పూజిద్దాం- పరియావరణాన్ని కాపాడుదాం అన్న సిద్ధాంతం తో ఐదు అడుగుల మట్టి వినాయకుడిని దాత బండి శ్రీనివాసరావు ఏర్పాటుచేయగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు వేజండ్ల శ్రీనివాసరావు ఐదువేల నూట పదహారు రూపాయిలు అత్యధిక విరాళమంది0చగా దాదాపుగా జర్నలిస్టు లందరూ విరివిగా విరాళాలు అందజేసి ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు బాపట్ల పట్టణ సి.ఐ పాల్గొని విఘ్నేశ్వరునికి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్ష్యులు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ మట్టి వినాయకుడిని ఏర్పాటుచేసి మట్టి వినాయకుడిని పూజిద్దాం- పరియావరణాన్ని పరిరక్షించాలన్న సిద్ధంతానికి కట్టుబడి అందరికి ఆదర్శంగా నిలివడం తన కెంతో సంతోషంగా ఉందన్నారు. జర్నలిస్టుల ఆధ్వర్యంలో వినాయకచవితి పండుగ నిర్వహించడం ఇది రెండవ పర్యాయం అని తెలిపారు, కుల మతాలకు అతీతంగా తోటి మీడియా మిత్రులు చేయూత నందించి ఈ కార్యక్రమం విజయ వంతం చేసినందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమములో బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసరావు తో పాటు బాపట్ల జిల్లా ప్రెస్ క్లబ్ కార్య దర్శి బత్తుల యజ్ఞ సురేష్, బండ్రెడ్డి గోపి, బండి శ్రీనివాసరావు,



మద్దిబోయిన గోపి, విన్నకోట శ్రీనివాసరావు, జోగి సువర్ణ రాజు, యాశం రాజారమేష్, తన్నీరు గోపి, కందేపు శ్రీకాంత్, కందుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# గుంతల పేటలో వైభవంగా వినాయక చవితి వేడుకలు.

## తొలి పూజ నిర్వహించిన సర్పంచ్ కవితమ్మ విజయ్ కుమార్ గౌడ్.

రాయల్ జర్నలిజం( రామసముద్రం) సెప్టెంబర్ 07 : రామసముద్రం మండల%శీ% గుంతల పేట గ్రామంలో వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవితమ్మ విజయ్ కుమార్ గౌడ్ స్వగ్రామం కావడంతో తొలి పూజలు నిర్వహించారు. విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వంటలో ఫైర్లు బాగా పండాలనిస్వామికి పూజలు నిర్వహించారు.గ్రామంలోని యువకులు గ్రామ ప్రజలుపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. రేపు జరగబోయే వినాయక నిమజ్జన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాబా రెడ్డి, కృష్ణారెడ్డి, చక్రపాణి రెడ్డి, మాజీ జెడ్పిటిసి శివశంకర్,తలారి నారాయణప్ప,రాజకుమార్, అరుణ్ కుమార్,వాల్మీకి యశ్వంత్,అశోక్ కుమార్,శంకర, రంజిత్,లోకేష్,భరత్,



బాలాజీ, కుమార్,వీరేష్,సౌండ్ సిస్టం తరుణ్,వినాయక సప్లయర్ శ్రీనివాసులు, ధనివ్,సునీల్, ఆనంద,విజయ్,శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వైభవంగా పూజలు అందుకున్న బొజ్జ గణపయ్య

రాయల్ జర్నలిజం (రామసముద్రం) సెప్టెంబర్ 7: రామసముద్రం మండలంలోని అన్ని పంచాయతీల పరిధిలోని వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆ మహాగణపతికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి తొలి పూజలు నిర్వహించారు.ప్రజలు మహిళలు ఉపవాసాలతో ఉదయాన నాగ లకు తనిపోసిప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.పితృదేవతలకుసమాధులలో పూజలు నిర్వహించారు.పంట పొలాలకు పూజలు నిర్వహించి పంటలు బాగా పండాలని వేడుకున్నారు. రాత్రిపూట మండపాల దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.యువత పెద్ద ఎత్తున ఎంజాయ్ చేశారు. ఆలయాల దగ్గర అన్న ప్రసాదాలు అందజేశారు.వివిధ రూపాలలో వినాయకుడు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు తదిత్తరులు పాల్గొన్నారు.







# ఐడీఎల్ కంపెనీ మాయం..గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం

కూకట్‌పల్లి: రియల్ ఎస్టేట్‌లో అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో కూకట్‌పల్లి ఒకటి.ఒకప్పుడు ఏ చిన్న షాపింగ్ చేయాలన్నా.. అమీర్‌పేట లేదా అబిడ్స్ వెళ్లేవారు. క్రమంగా ఈ ప్రాంతం నిర్మాణ రంగంలో ప్రగతి పథంలోకి దూసుకొచ్చింది. ప్రసిద్ధి చెందిన మాల్స్ సైతం ఇక్కడ కొలువుదీరడంతో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. ప్రస్తుతం అమీర్‌పేట మాత్రమే కాదు.. నగరంలోని పలు ప్రాంతాల నుంచి షాపింగ్ చేయాలంటే ఇక్కడికే వస్తున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మరికొన్ని మాల్స్ నిర్మాణం కూడా జరుగుతున్న నేపథ్యంలో రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధిని సంతరించుకునే అవకాశం ఉంది. దీంతో భారీ నిర్మాణ సంస్థలు సైతం ఇటుగా దృష్టి సారించాయి. ప్రస్తుతం వందల ఎకరాల్లో గేటెడ్ కమ్యూనిటీలు అందుబాటులోకి రానున్నాయి. ఇక్కడ భూముల ధరలకు రెక్కలొచ్చాయి. కొన్ని ప్రాంతాలకే పరిమితమైన రూ.లక్షల్లో ధర.. ప్రస్తుతం డిమాండ్ ఉన్న అన్ని ప్రాంతాలకు విస్తరించడం గమనార్హం.

### విరివిగా ఆకాశహర్మ్యాలు..

రియల్ ఎస్టేట్ రంగం విస్తరణ.. అభివృద్ధి ప్రభుత్వం తీసుకునే కొన్ని నిర్ణయాలపైనా ఆధారపడి ఉంటుంది. ఒకప్పుడు మూసాపేట నుంచి హైటెక్‌సిటీకి దారి ఉండేదికాదు. 100 అడుగులతో ఈ రహదారి విస్తరించేందుకు 25ఏళ్ల క్రితం జరిగిన ప్రయత్నంతో ఒక్కసారిగా ఈ రోడ్డుకు మహర్దశ వచ్చింది. దీని నిర్మాణం తర్వాత ఇరువైపులా భారీ భవనాలు, ఆకాశహర్మ్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఒకప్పుడు ఇటుగా వెళ్లాలంటే మొత్తం నిర్మానుష్యంగా ఉండడంతో ప్రజలు భయపడేవారు. విశాలమైన రోడ్డు అందుబాటులోకి రావడంతో గేటెడ్ కమ్యూనిటీలు భారీగా నిర్మాణమయ్యాయి. విల్లాలు, అపార్ట్‌మెంట్లు, ఆకాశహర్మ్యాలు వెలిశాయి. ఒక్కసారిగా భూముల ధరలు సైతం ఆకాశాన్నంటాయి. తర్వాత మరో ప్రత్యామ్నాయ రహదారిగా కూకట్‌పల్లి జాతీయ రహదారికి అనుసంధానంగా ఐడీఎల్(జీవోసీఎల్) ఫ్యాక్టరీ మధ్య నుంచి అభివృద్ధికి ప్రభుత్వం 20ఏళ్ల క్రితం ముందుకొచ్చింది. ఇలా స్థల సేకరణ చేసి 100 అడుగులతో జాతీయ రహదారి నుంచి నేరుగా హైటెక్‌సిటీకి వెళ్లేలా మూసాపేట–హైటెక్‌సిటీ రోడ్డుకు కలిపారు. అయితే ఈ రోడ్డుకు ఒకచోట రంగధాముని చెరువు ఉండగా.. మరోచోట రంగనాయకస్వామి దేవాలయం ఉంది. ఇక



రోడ్డు ప్రవేశంలో కొంతమేర ప్రైవేటు స్థలాలు ఉండగా.. మిగతా అంతా ఐడీఎల్ సంస్థకు చెందిన 240 ఎకరాల స్థలమే. 1961లో ఇక్కడ స్థాపించిన ఐడీఎల్‌లో డిటోనేటర్ల తయారీ జరిగేది. తరచూ ఈ ఫ్యాక్టరీలో ప్రమాదాలు జరగడం.. కార్మికులు ప్రాణాలు కోల్పోతుండడంతో జనావాసాల మధ్య ఉన్న ఈ సంస్థను తరలించాలన్న డిమాండ్లు వచ్చాయి.

### రియల్ ఎస్టేట్ సంస్థల చేతుల్లోకి వందల ఎకరాలు

ఐడీఎల్ రోడ్డు ఇప్పటికే అత్యంత రద్దీగా ఉంటుంది. ఏడాది క్రితం ఐడీఎల్ సంస్థలో కార్యకలాపాలన్నీ నిలిపేసి 60ఎకరాలకు పైగా ఒక రియల్‌ఎస్టేట్ సంస్థకు విక్రయించడంతో వారు విల్లాలు.. అపార్ట్‌మెంట్ల నిర్మాణం చేపట్టారు. మిగతా 180కి పైగా ఎకరాలను సైతం మరికొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలకు విక్రయించడం.. ఇప్పటికే ఫ్యాక్టరీని సైతం ఇక్కడి నుంచి దాదాపుగా తరలించడంతో మరిన్ని నివాస భవనాలు అందుబాటులోకి రానున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని రోడ్డు ప్రారంభంలోని ప్రైవేటు స్థలాల యజమానులు సైతం ఫంక్షన్‌హాల్స్, గేటెడ్ కమ్యూనిటీల నిర్మాణం ప్రారంభించారు. ఇలా ఈ రోడ్డులోని దశాబ్దాల చరిత్ర ఉన్న ఐడీఎల్ సంస్థ మాయమై.. ఆకాశాన్నంటే బహుళ అంతస్తు భవనాలు, విలాసవంతమైన విల్లాలు రానున్నాయి. రాబోయే రోజుల్లో ఈ రోడ్డు అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతోపాటు గేటెడ్ కమ్యూనిటీలకు నిలయంగా మారే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ట్రాఫిక్ కూడా గణనీయంగా పెరిగే అవకాశాలున్న నేపథ్యంలో..

# బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అలక.. కారణం అదే ?

హైదరాబాద్: తెలంగాణ బీజేపీలో కీలక నేతల మధ్య గ్యాప్ ఏర్పడిందా ? కొత్తగా వచ్చిన నేతలు, చాలా ఏళ్లుగా పార్టీలో ఉన్న సీనియర్ నేతల మధ్య సయోధ్య సాధ్యం కావడం లేదా ?అనే అంశాలపై ఇప్పుడు అంతటా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బీజేఎల్పీ నేతగా ఉన్న ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లారనే ప్రచారం జరుగుతోంది. బీజేఎల్పీ నేతగా కీలక హోదాలో ఉన్నప్పటికీ తనకు పార్టీలో తగిన ప్రాధాన్యత దక్కడం లేదనే అభిప్రాయంలో ఏలేటి ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవలే బీజేపీ హైకమాండ్ జారీ ఒక ఆదేశం వల్లే ఆయన నిరాశకు లోనయ్యారని సమాచారం.తెలంగాణలో వరదలు సంభవించిన ప్రాంతాల్లో బాధితులను పరామర్శించేందుకు బీజేపీ రెండు టీమ్‌లను ఏర్పాటు చేసింది. ఒక టీమ్‌కు బండి సంజయ్, మరో టీమ్‌కు ఈటల రాజేందర్ సారథ్యం వహిస్తారని పార్టీ హైకమాండ్ ప్రకటించింది. దీన్ని విన్నప్పటి నుంచి ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లారని అంటున్నారు. బీజేఎల్పీ నేతగా ఉన్నా.. తనకు ఈ కార్యక్రమంలో తగిన ప్రయారిటీ ఇవ్వకపోవడంపై ఆయన పెదవి విరిచినట్లు సమాచారం. అందుకే ఇటీవలే పలు వరద ప్రభావిత ప్రాంతాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలకు ఏలేటి గైర్హాజరయ్యారని సంబంధిత వర్గాలు తెలిపాయి.బీజేఎల్పీ నేతగా ఉన్న తాను ఈటల రాజేందర్ టీమ్‌లో సభ్యుడిగా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించలేననే అభిప్రాయంలో ఏలేటి ఉన్నారని అంటున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు అందరినీ ఒక టీమ్‌గా ఏర్పాటు చేసి ఏదైనా ఒక రూట్‌లో ఫీల్డ్ విజిట్‌కు పంపితే బాగుండేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అనుచరులు అంటున్నారు. కనీసం తమ నాయకుడికి ప్రొటోకాల్ ప్రకారం ప్రయారిటీ ఇవ్వకపోవడాన్ని తప్పుపడుతున్నారు. వరద ముంపు ప్రాంతాల పరిశీలనకు మరో బీజేపీ ఎమ్మెల్యే రామారావు పాటిల్ కూడా దూరంగా ఉండిపోయారు. ఈ వ్యవహారాన్ని బీజేపీ అధినాయకత్వం ఎలా సరిదిద్దుతుందో వేచిచూడాలి.

# 'ఆ నిర్ణయం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుంది' - మెట్రోమ్యాన్ శ్రీధరన్



తిరువనంతపురం: కేరళలోని ఓ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఆ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు మెట్రో మ్యాన్ శ్రీధరన్. భరత్‌పుజా నదిపై తిరువనయ- తవనూర్ వంతెన పునఃనిర్మాణ సాధ్యాసాధ్యాలను పరిశీలించడంపై రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు.నదీ తీరంలో ఉన్న దేవాలయాల పవిత్రత దెబ్బతినకుండా వంతెన నిర్మాణం చేపట్టాలన్నారు. సెప్టెంబర్ 8 నుంచి మొదలు కానున్న ఈ వంతెన మార్గాన్ని వ్యతిరేకిస్తూ కేరళ హైకోర్టులో పిల్ దాఖలు చేశారు.భరత్‌పుజా నదిపై నిర్మించనున్న వంతెన మార్గాన్ని ఈ శ్రీధరన్ వ్యతిరేకిస్తున్నారు. ఇరువైపులా ఉన్న ఆలయాలను ఆ వంతెన వేరు చేస్తుందని, అది హిందువుల మనోభావాలను దెబ్బతీస్తుందని వాదిస్తున్నారు. ఆ అలైన్‌మెంట్ మార్చేందుకు ఉచితంగా తాను సేవలందిస్తానని.. ఒక అవకాశం ఇస్తే దాన్ని ఎలా నిర్మించాలో చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ముఖ్యమంత్రితోపాటు సంబంధిత మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు. కానీ, అటువైపు నుంచి స్పందన లేకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు.

# 'గణేష్ విగ్రహం హైట్‌ను బట్టి చలాన్లు'..హోం మంత్రి పై విమర్శలు

అమరావతి : దేశవ్యాప్తంగా శనివారం గణేషుని ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. ఈ క్రమంలో కొన్ని రోజుల నుంచే మండపాల ఏర్పాటుకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు అమలు చేస్తోంది.గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో భక్తులకు గణేష్ మండపాల ఎలాంటి వాతావరణం ఉండాలనే దానిపై కూడా సూచనలు చేశారు. అసలు విషయంలోకి వెళితే..గణేష్ మండపాలకు అనుమతుల కోసం ప్రభుత్వం ఇటీవల సింగిల్ విండో విధానాన్ని తీసుకొచ్చింది. అయితే మైక్ పర్మిషన్‌కు, విగ్రహం హైట్‌ను బట్టి చలాన్లు కట్టాల్సి ఉంటుందని హోం మంత్రి అనిత చెప్పడం వివాదాస్పదం అవుతోంది. మైక్ పర్మిషన్‌కు రోజుకు రూ.100, ఎకో ఫ్రెండ్లీ




విగ్రహం 3-6 అడుగులుంటే రూ.350, ఆరు అడుగుల పైన ఉంటే రోజుకు రూ.700 చలానా కట్టాలి అని ఆమె చెప్పారు. దీంతో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఒకరోజు వేతనం తో పాటు నిత్యవసరసరుకులు పంపిణీ చేసిన రెవెన్యూ ఉద్యోగులు



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) సెప్టెంబర్ 7 : రెవెన్యూ ఉద్యోగులు చాలా గొప్పగా సేవలందించారని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వరద బాధితులకు ఏపీ రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఒకరోజు వేతనం విరాళంగా ఇచ్చారన్నారు. అదిగాకుండా ఐదు ట్రక్కులలో దుప్పట్లు, వివిధ రకాల పచ్చళ్ళు, నిత్యవసర సరుకులలు, మినరల్ వాటర్ బాటిల్స్ ను విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. విజయవాడలోని వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ చేయనున్న వాహనాలను జిల్లా కలెక్టర్ వెంకట మురళి శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. విపత్తు నిర్వహణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నో సూచనలు చేశారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయన మార్గదర్శకాలు, స్ఫూర్తితో ఎలాంటి మరణాలు లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గతంలో ఏడు లక్షల క్యూసెక్కులు వరదనీరు వస్తే అది ఒక భయంకరమైన విపత్తుగా భావించేవారు అలాంటిది ఈసారి ఊహకు కూడా అందని విధంగా 11:30 లక్షలు క్యూసెక్కుల పైగా వరద నీరు లంక గ్రామాలకు రావడం జరిగిందన్నారు. ఇంతటి విపత్తును ప్రణాళిక బద్దంగా ముందస్తు జాగ్రత్తలతో ఎదుర్కోగలిగామన్నారు అధికారులు కూడా ఆదేశాల పాటించే సహకరించారన్నారు. రెండు పశువుల మినహా జీవాల మరణాలు జరగలేదన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు రాత్రి పగలు తేడా లేకుండా భారీ వర్షం, వరదకు దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారన్నారు. అన్ని వ్యవస్థలకు సూచనలు చేశారన్నారు. సమగ్ర ప్రణాళికతో జిల్లా యంత్రాంగం, వ్యవస్థలన్నీ అవిశ్రాంతంగా పనిచేయడంతో నష్టాలను అరికట్టగలిగామన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి నుంచి అటెండర్ వరకు అన్ని స్థాయిలో ఉద్యోగులు చాలా బాగా పనిచేశారన్నారు. తహసిల్దార్ ల సేవలు అభినందనీయమన్నారు. పంటలకు భారీగా నష్టం వాటిల్లిందన్నారు. బాపట్ల, రేపల్లె ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసినప్పటికీ సహాయక చర్యలు చేపట్టామన్నారు. వరద బాధితులకు బ్లాంకెట్స్, వస్త్రాలను పంపుతున్నట్లు చీరాల శాసనసభ్యులు ఎం మాలకొండయ్య ఫోన్ ద్వారా తెలిపారని వివరించారు. వరదకు నష్టం వాటిల్లిన లంక గ్రామాలలోని 24 ఆవాస ప్రాంతాల ప్రజలకు దాతలు ఇచ్చిన సహాయాన్ని సమానంగా అందించడానికి డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీకుమారుని పర్యవేక్షణ అధికారిగా నియమించామన్నారు. లంక గ్రామాలలో పస్తులు ఉంటున్న 4,400 పశువుల కొరకు 400 టన్నుల దాణా ను సంగం డెయిరీ నుంచి తెప్పించి శనివారమే పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎండు గడ్డి మొత్తం కుళ్ళిపోయిందని, పచ్చి గడ్డి రావాలంటే మరో నెల రోజులు సమయం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఒక్కొక్క పశువుకి 25 కేజీల చొప్పున శక్తివంతమైన దాణా రెండు రోజుల క్రితమే ఇచ్చామన్నారు. రెవెన్యూ ఉద్యోగులు, రెవెన్యూ అసోసియేషన్ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన తీసుకున్న సహాయక చర్యలతోనే వరద విపత్తుకి ప్రజల ప్రాణ, జీవాల నష్టం జరగలేదని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు చెప్పారు. జిల్లా కలెక్టర్ నాలుగు రోజులు పాటు రాత్రి పగలు కొల్లూరులోనే ఉండి నిరంతరం పర్యవేక్షించారని తెలిపారు. బృహత్తరమైన ప్రణాళిక, అన్ని వ్యవస్థలు, అధికారులను సమన్వయం చేసుకుంటూ గొప్పగా పని చేయడం అభినందనీయమన్నారు. కలెక్టర్ తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలతోనే విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు సురేష్, కార్యదర్శి ఓంకార్, మహిళా రెవెన్యూ ఉద్యోగుల సంఘం చైర్మన్ పి రజిని, ప్రధాన కార్యదర్శి షేక్ హజ్రాబేగం, తదితరులు పాల్గొన్నారు. ఏపీ రెవెన్యూ మహిళ ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కేకు కట్ చేశారు. విపత్తు నిర్వహణలో రెవెన్యూ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

రాయల్ జర్నలిజం ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# పాకిస్తాన్ నుంచి భారీగా ఆయుధాలు కొంటున్న బంగ్లాదేశ్.. ఇండియానే లక్ష్యమా..?



న్యూఢిల్లీ : రిజర్వేషన్ కోటాని వ్యతిరేకిస్తూ బంగ్లాదేశ్ హింసాత్మక అల్లర్ల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి భారత్ పారిపోయి రావాల్సి వచ్చింది.అయితే, ప్రస్తుతం బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మహ్మద్ యూనస్ ఉన్నారు. షేక్ హసీనా దిగిపోయిన తర్వాత లౌకిక దేశంగా ఉన్న బంగ్లా నెమ్మదిగా ఇస్లామిక్ రాడికల్ పాలన దిశగా వెళ్తోంది. ఇందుకు అక్కడ హిందువులపై జరుగుతున్న దాడులు, హత్యలు ఈ ఆరోపణల్ని బలపరుస్తున్నాయి. మరోవైపు పాకిస్తాన్‌కి చెందిన ఐఎస్ఐ ఆ దేశంలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇదిలా ఉంటే, షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయిన తర్వాత పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు బలపడుతున్నాయి. మరోవైపు బంగ్లాదేశ్ గతంలో ఎప్పుడూ లేని విధంగా తన ఆర్మీ కోసం భారీగా మందుగుండు సామాగ్రి, ఆయుధాలను పాకిస్తాన్ నుంచి కొనుగోలు చేస్తోంది. పాక్ రక్షణ రంగ సంస్థలు కూడా బంగ్లాదేశ్ ఆర్డర్లను వేగంగా డెలివరీ చేసేందుకు ఆ దేశ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ ఆదేశాలు అందుకున్నాయని తెలుస్తోంది.బంగ్లాదేశ్ సాంప్రదాయకంగా ప్రాంతీయ భౌగోళిక రాజకీయాల్లో తటస్థ వైఖరిని కలిగి ఉంది. ఈ ప్రాంతంలో బిగ్ ప్లేయర్స్ అయిన భారత్, చైనాలతో సమతుల్యంగా ఉండేది. అయితే, ఇప్పుడు మాత్రం పాక్ నుంచి రక్షణ సామాగ్రి పెద్ద ఎత్తున దిగుమతి చేసుకోవడం భారత్‌ని అలర్ట్ చేసింది. ఈ రక్షణ రంగ ఆర్డర్లు ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను సూచిస్తోంది. నివేదికల ప్రకారం.. బంగ్లాదేశ్ 40,000 రౌండ్ల మందుగుండు సామగ్రిని, 2,000 యూనిట్ల ట్యాంక్ మందుగుండు సామగ్రిని, 40 టన్నుల RDX పేలుడు పదార్థాలను మరియు 2,900 హై-ఇంటెన్సిటీ ప్రొజెక్టైల్‌ని పాకిస్తాన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ నుండి ఆర్డర్ చేసింది. ఈ షిప్‌మెంట్స్ మూడు దశల్లో బంగ్లాకి పాక్ అందివ్వనుంది. సెప్టెంబర్ 2024లో తొలి విడతతో ప్రారంభమై, డిసెంబర్ 2024 వరకు డెలివరీలు పూర్తవ్వనున్నాయి.బంగ్లాదేశ్ ఇలా ఆయుధాలను కొనుగోలు చేయడంపై భారత్‌కి హెచ్చరిక లాంటిదే. ముఖ్యంగా ఇటీవల కాలంలో బంగ్లాలో భారత వ్యతిరేకత తీవ్రంగా పెరిగింది. ఆ దేశంలో బీఎన్పీ, జమాతే ఇస్లామీ పార్టీలు ఏకంగా భారత్‌ని హెచ్చరించే స్థాయిలోకి వెళ్లాయి. మరోవైపు పాక్‌కి చేసిన ఆర్డర్లలో సరిహద్దు నుంచి 30 కి.మీ వరకు పేల్చగలిగే ఆయుధాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే బంగ్లా చుట్టూ భారత్ ఉండటం, మన దేశాన్ని టార్గెట్ చేస్తూనే వీటిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్‌తో బంగ్లా రక్షణ సంబంధాలు భారత్‌ని ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి.

# ఇండోనేషియాలో పోప్ ఫ్రాన్సిస్‌పై దాడి.. ఏడుగురు నిందితులు అరెస్ట్



న్యూఢిల్లీ : ఇండోనేషియా పోలీసులు మత నాయకుడు పోప్ ఫ్రాన్సిస్‌పై దాడికి కుట్ర పన్నారనే ఆరోపణలపై 7 మందిని అరెస్టు చేశారు. ఇండోనేషియా పోలీసులకు చెందిన యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ డిటాచ్‌మెంట్-88 ఈ అరెస్టు చేసింది.జకార్తా సమీపంలోని బోగోర్, బెకాసి నగరాల్లో ఈ అరెస్టులు జరిగాయి. డిటాచ్‌మెంట్-88 ప్రతినిధి అశ్విన్ సిరెగర్ మాట్లాడుతూ.. అరెస్టయిన వ్యక్తులు ఒకరికొకరు తెలుసా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదని అన్నారు. ఈ ఘటనపై మాట్లాడుతూ.. పోప్ ఫ్రాన్సిస్‌పై దాడికి కొందరు వ్యక్తులు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాల నుండి మాకు సమాచారం అందిందని, దాని ఆధారంగా వేము చర్య తీసుకున్నామని.. ఏడుగురిని అదుపులోకి తీసుకున్నామని సిరెగర్ చెప్పారు. సోమ, మంగళవారాల్లో ఎక్కువ మందిని అరెస్టు చేశారు.

**పోప్ ఫ్రాన్సిస్ ఇండోనేషియా పర్యటన**

మత నాయకుడు పోప్ ఫ్రాన్సిస్ ప్రస్తుతం తన 12 రోజుల పసిఫిక్ ఆసియా పర్యటనలో ఉన్నారు. ఇందులో పాపువా న్యూ గినియా, తైమూర్-లెస్టె, సింగపూర్, ఇండోనేషియా ఉన్నాయి. అతని ఇండోనేషియా పర్యటన మంగళవారం నుండి శుక్రవారం వరకు ఉంది. ఇది ఈ ప్రయాణంలో మొదటి దశ కూడా. ఈ సమయంలో దుండగులు అతనిపై దాడికి ప్లాన్ చేశారు. ప్రపంచంలో అత్యధిక ముస్లిం జనాభా ఉన్న దేశంలో కేవలం మూడు శాతం క్యాథలిక్ క్రైస్తవులు మాత్రమే నివసిస్తున్నారు.

**మసీదుకు వెళ్లడంపై ఆగ్రహం**

దక్షిణాసియాలోనే అతిపెద్ద మసీదు అయిన ఇస్తిఖ్‌లాల్‌ను క్రైస్తవ మత గురువు సందర్శించడంపై నిందితులు ఆగ్రహం వ్యక్తం చేశారని డిటాచ్‌మెంట్-88 ప్రతినిధి అశ్విన్ తెలిపారు. పోప్ ఫ్రాన్సిస్ పర్యటన సందర్భంగా ఆజాన్‌ను ప్రసారం చేయవద్దని ప్రభుత్వం టీవీ ఛానళ్లకు విజ్ఞప్తి చేయడంపై కూడా నిందితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిటాచ్‌మెంట్-88 అధికార ప్రతినిధి మాట్లాడుతూ నిందితుల్లో కొందరు ఐసిస్‌తో సంబంధం కలిగి ఉన్నారని తెలిపారు. వారి ఇళ్లపై దాడి చేసినప్పుడు, అక్కడ నుండి విల్లు, బాణాలు, డ్రోన్, ISIS కరపత్రాలు స్వాధీనం చేసుకున్నారు.

# 'రాజకీయాల్లో పవర్ అనేది పవరే'..మాజీ సీఎం జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు



అమరావతి : సీఎం చంద్రబాబు పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు దారుణమని టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ క్రమంలో ఆయన నేడు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం చవిచూసిన సంగతి తెలిసిందే. వైసీపీకి ప్రతిపక్ష హోదా ప్రజలు ఇవ్వలేదని వారిపై వైఎస్ జగన్ కక్ష కట్టారన్నారని ఆరోపించారు. సింగ్ నగర్ ప్రాంతం వైసీపీకి అనుకూలంగా ఉన్న ప్రాంతమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 16 మంది పోటీ చేస్తే వారంతా కనపడడం లేదన్నారు. జలాశయాల విషయంలో వైఎస్ఆర్ ఆశయాన్ని జగన్ ముందుకు తీసుకు వెళ్లలేదని విమర్శించారు.వైఎస్ జగన్ బుడమేరు పనులు పూర్తి చేసి ఉంటే విజయవాడకు నేడు ఈ పరిస్థితి వచ్చేది కాదని తెలిపారు. గత ప్రభుత్వం వల్లే విజయవాడకు ఈ దుస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 16 మంది వైసీపీ వారు ఉమ్మడి కృష్ణా జిల్లాలో వరద వస్తే ఎవ్వరూ రాలేదని..అలాంటి వారు చంద్రబాబు ఇక్కడే ఉండి సహయక చర్యలు చేస్తుంటే ఆయనను విమర్శలు చేస్తారా అని మండిపడ్డారు. విదేశాలకు వెళదామనుకున్న జగన్ ఇక్కడ ఉండి ప్రజలకు సేవ చేయాలని అలా కాకుండా ఆయన రాజకీయ విమర్శలు చేస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని విమర్శించారు. రాజకీయాల్లో పవర్ అనేది పవరే అని..పవర్‌లో ఉన్న వారు పిచ్చి వాగుడు వాగడం సరికాదని..కావాలంటే ఇప్పుడు వచ్చి మాట్లాడమనండి అంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ సవాల్ విసిరారు.

# పండగపూట మరో రైలు ప్రమాదం.. ఉలిక్కిపడ్డ రైల్వే శాఖ



న్యూఢిల్లీ : మనదేశంలో రైలు ప్రయాణం చేసే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. ప్రయాణ ఖర్చులు తక్కువగా ఉండడం, సమయం ఆదా అవడంతో ట్రైన్ జర్నీకే ఎక్కువ మంది ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు.నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు చేరవేస్తున్నది రైల్వే శాఖ. అయితే ఇటీవల చోటుచేసుకుంటున్న రైలు ప్రమాదాలు ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. రైల్లో మంటలు చెలరేగడం, రైలు పట్టాలు తప్పడం, ఒకదానికి ఒకటి ఢీకొట్టడం వంటి ఘటనలు జరుగుతున్నాయి. దీంతో రైలు ప్రయాణం చేయాలంటేనే భయపడే పరిస్థితి నెలకొన్నది. ఈ క్రమంలో పండగపూట మరో రైలు ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రైల్వే శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఇంతకీ ఎక్కడంటే?మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ స్టేషన్ వద్ద శనివారం తెల్లవారుజామున ఇండోర్-జబల్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు (22191) "డెడ్ స్టాప్ స్పీడ్" వద్ద ప్రమాదానికి గురైంది. రెండు కోచ్‌లు పట్టాలు తప్పాయని అధికారులు వెల్లడించారు. ఈ రైలు ప్రమాదం జబల్‌పూర్ రైల్వే స్టేషన్‌కు 150 మీటర్ల దూరంలో ఉదయం 5.50 గంటలకు చోటుచేసుకుంది. రైలు ఇండోర్ నుంచి వస్తుండగా జబల్‌పూర్ స్టేషన్ ప్లాట్‌ఫారమ్ నంబర్ 6కి చేరుకుంటున్న సమయంలో ముందు ఉన్న రెండు కోచ్‌లు పట్టాలు తప్పాయని సీపీఆర్‌వో హర్షిత్ శ్రీవాస్తవ చెప్పారు.అయితే ఈ ప్రమాదంలో ఎవరికి ఏం కాలేదని, ప్రయాణికులంతా సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ప్రాణ నష్టం ఏమీ జరగకపోవడంత అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఇక రైలు ప్రమాదానికి గురైన వెంటనే ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ప్రాణ భయంతో వణికిపోయారు.

# బుడమేరు విషయంలో.. లోకేష్ చేతులెత్తయడమే మంచిదయిందా..



అమరావతి : ఇటీవల వర్షాలకు బుడమేరు కు రికార్డు స్థాయిలో వరద వచ్చింది. పొరుగున ఉన్న ఖమ్మం నుంచి విపరీతమైన వరదరావడంతో బుడవేరు తారా స్థాయికి మించి ప్రవహించింది.ఫలితంగా విజయవాడ నగరం ముంపునకు గురైంది. దీంతో ప్రాంతంలో సహాయక చర్యలు సాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో శుక్రవారం భారత ఆర్మీ రంగంలోకి దిగింది.. దానికంటే ముందు బుడమేరు విషయంలో ఏపీ మంత్రి లోకేష్ చేతులెత్తేయడంతో ఆర్మీ రంగంలోకి దిగింది. ఫలితంగా బుడమేరు సమస్యకు తాత్కాలికంగా ఒక పరిష్కారం లభించింది.ఎగువ ఖమ్మం నుంచి భారీగా వరద నీరు రావడంతో బుడమేరుకు మూడు ప్రాంతాలలో గండ్లు పడ్డాయి. ఆ గండ్లు మొత్తం పూడ్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయించారు. ఆ బాధ్యతలను మంత్రులు లోకేష్, రామానాయుడుకు అప్పగించారు. వాటిని యుద్ధ ప్రాతిపదికన ఎలా కూర్చోవాలి అనే విషయంలో తక్షణ ప్రణాళిక తయారుచేసి ముఖ్యమంత్రికి రామానాయుడు, లోకేష్ వివరించారు. ఇదే క్రమంలో ఆ మూడు గండ్లలో రెండు గండ్ల వద్ద రామానాయుడు, లోకేష్ తిష్ట వేశారు. అర్ధరాత్రి సమయం వరకు అక్కడే ఉండి వాటిని పూడ్చించారు. అయితే మూడవ గండి చాలా పెద్దది. ఇది పది నుంచి 15 మీటర్ల లోతు ఉంది. 100 మీటర్లకు పైగా పొడవు ఉంది. ఆ విషయంలో లోకేష్ పూర్తిగా చేతులెత్తేశారు.."ఇది చాలా పెద్ద గండి. దీనిని పూడ్చేసత్తా మన వద్ద లేదని" అధికారులతో స్పష్టం చేశాడు. తినే పద్యంలో గురువారం కేంద్రం నుంచి ఏరియల్ పరిశీలనకు వచ్చిన మంత్రి వద్ద విషయాన్ని వెల్లడించాడు. ఆర్మీని రంగంలోకి దింపాలని కోరాడు. దీంతో వెంటనే శుక్రవారం ఆర్మీ రంగంలోకి దిగింది. ఆ పనులు చేయడం మొదలుపెట్టింది.. దీంతో యుద్ధ ప్రాతిపదికన ఆ గండిని పూడ్చే పనులు మొదలయ్యాయి.

**డాంబికాలకు పోలేదు**

ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో లోకేష్ డాంబికాలకు పోలేదు. మేమే చేస్తామని గొప్పలకు పోలేదు. వాస్తవాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లాడు. ప్రజల ప్రాణాలకు విలువ ఇచ్చి.. మరో వర్షం కురిస్తే జరిగే నష్టాన్ని అంచనా వేసి.. తక్షణమే నిర్ణయం తీసుకున్నాడు.. లోకేష్ విజ్ఞప్తితో ఆర్మీ మైలవరం, కొండపల్లి, కవులూరు వద్ద ఏర్పడిన బుడమేరు గండిని పూడ్చేందుకు అవసరమైన అన్ని పరికరాలతో వచ్చింది.. జరుగుతున్న పనులకు తమ వంతు సహకారాన్ని అందించింది.. బుడమేరు వద్ద జరుగుతున్న పనులను మంత్రి రామానాయుడు పరిశీలించారు. ఆర్మీ అధికారులతో మాట్లాడారు. బుడమేరు కట్ట చివరి నుంచి మూడో గండి పడిన ప్రాంతాన్ని ఆర్మీ క్షుణ్ణంగా పరిశీలించింది. పనులను మొదలు పెట్టింది.. శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు కూడా అక్కడ పనులు జరుగుతూనే ఉన్నాయి. ఆ పనులు జరుగుతున్న తీరును స్థానికులు నిశితంగా పరిశీలిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన పనులు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే మరో వర్షం పడితే విజయవాడ మళ్ళీ నీట మునగకుండా ఉండేందుకు చేపడుతున్న రక్షణ చర్యలను కొనియాడుతున్నారు. కొన్నిసార్లు మన వైఫల్యాన్ని ఒప్పుకోవాలి. మన స్థాయిని బట్టి మాట్లాడాలి. అప్పుడే పనులు జరుగుతాయి.

# టీ కాంగ్రెస్ సీనియర్లకు ఒకటే ఆప్షన్ !




హైదరాబాద్ : త్వరలో ఉత్తమ్ రెడ్డి సీఎం . నా నాలుకపై మచ్చలున్నాయని రాజగోపాల్ రెడ్డి వంటి వాళ్లు తమ పార్టీలో ఏదో జరిగిపోతోందని చెప్పడానికి ట్రై చేస్తూనే ఉన్నారు.కానీ రేవంత్ రెడ్డి మాత్రం.. తన మార్క్ రాజకీయాలు తాను చేసుకుంటూ పోతున్నారు. తాము ఆవేశపడిపోతున్నాము కానీ.. తమను రేవంత్ పాతాళంలోకి తొక్కేస్తున్నాడని ఇలాంటి సీనియర్లకు.. ఇప్పుడప్పుడే తెలుస్తోంది.పీసీసీ చీఫ్ గా మధుయాష్కీని పెట్టేలా చేసుకుని రేవంత్ కు ప్రతి విషయంలోనూ అడ్డం పడాలని ఆయనను బలహీనపరచాలని గట్టి ప్రయత్నాలు చేసిన సీనియర్ల రాజకీయానికి. . రేవంత్ తనదైన మార్గంలోనే చెక్ పెట్టారు. రేవంత్ బీజేపీకి దగ్గరవుతున్నాడని.. బీఆర్ఎస్ చేసే ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్లు కాంగ్రెస్ హైకమాండ్ వద్దకు పలుమార్లు తీసుకెళ్లారు. హైడ్రా కూల్చివేతల విషయాన్నీ వ్యతిరేకించారు. రేవంత్ పై లెక్కలేనన్ని ఫిర్యాదులు చేశారు. చివరికి ఏవీ వర్కవుట్ కాలేదు. పీసీసీ చీఫ్ గా రేవంత్ చాయిస్ కే హైకమాండ్ ప్రాధాన్యత ఇచ్చింది.ఇప్పుడు సీనియర్లకు మరో దారి లేదు. కానీ ఇప్పటికే రేవంత్ ను వ్యతిరేకం చేసేసుకున్నారు. ఆయన బయట వ్యక్తి అని.. బీజేపీలోకి పోతారని ఎంత చెప్పినా హైకమాండ్ నమ్మలేదంటే.. తమపై నమ్మకం లేదని .. వారికి క్లారిటీ వచ్చి ఉండాలి. రేవంత్ వద్ద ఇప్పుడు పలుకుబడి పెంచుకోకపోతే.. సీనియర్లందరికీ.. రేవంత్ పొలిటికల్ స్పాట్ డిసైడ్ చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# సత్యవేడుకి ఉపఎన్నిక అనివార్యమా.. రాజీనామా ఆలోచనలో ఆదిమూలం



అమరావతి : లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం త్వరలో తన పదవికి రాజీనామా చేసే ఆలోచనలో ఉన్నారా అంటే అవుననే సమాధానం వస్తోంది.నియోజకవర్గంలోని పరిస్థితులు చూస్తుంటే ఉప ఎన్నిక జరగక తప్పదన్నట్టు కనిపిస్తోంది. ఊహించని విధంగా సత్యవేడుకు ఉప ఎన్నిక ముంచుకు రావచ్చని విశ్లేషకులు చెప్తున్నారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం టీడీపీ మహిళా కార్యకర్తను లైంగికంగా వేధించిన కేసులో ఇరుక్కున్నారు.ఉద్దేశపూర్వకంగానే ఆయన్ను ఇరికించారా అనేది అటుంచితే- తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఆదిమూలం మీద అత్యాచారం కేసు నమోదైంది. తిరుపతిలోని భీమాస్ ప్యారడైజ్ హోటల్లోని రూమ్ నంబర్లు 105, 106ల్లో ఆదిమూలం తనను శారీరకంగా హింసిస్తూ అత్యాచారం చేసినట్టు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ నేపథ్యంలో ఆదిమూలం రాసలీలలు నిర్వహించిన హోటల్ తాలూకు సీసీ టీవీ ఫుటేజ్‌ని కూడా పోలీసులు సేకరించినట్టు తెలుస్తోంది.మొన్నటి ఎన్నికల వేళ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వచ్చారు ఆదిమూలం.తెలుగుదేశం మహిళా కార్యకర్త విషయంలో లైంగిక వేధింపులకు పాల్పడుతూ సీక్రెట్ కెమెరాలకు దొరికిపోయి తన బతుకును రచ్చ చేసుకున్నారనే విమర్శలు వస్తున్నాయి.ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది.దీనిపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఇంత రచ్చ అయిన నేపథ్యంలో ఆదిమూలం చేత ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించాలని చంద్రబాబు భావిస్తున్నట్టు సమాచారం.ఎమ్మెల్యే పదవికి ఆదిమూలం రాజీనామా చేస్తే మాత్రం ఆ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమే. రాజీనామా తరువాత ఆదిమూలం మళ్ళీ వైసీపీ గూటికి వెళ్ళి పోటీ చేసినా గెలిచే అవకాశాలు తక్కువే.ఉప ఎన్నికల తప్పదంటే ఇప్పుడు టీడీపీ కూడా అభ్యర్థిని వెతుక్కోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.మొన్నటి ఎన్నికల సందర్భంగా స్థానిక నేత జె.డి.రాజశేఖర్‌కి టీడీపీ టిక్కెట్ దక్కాల్సి ఉండగా అప్పుడే పార్టీలోకి వచ్చిన ఆదిమూలంకి కేటాయించారు.అయితే క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ నిర్ణయానికి కట్టుబడి, ఆదిమూలం గెలుపుకు తనవంతు కృషి చేశారు రాజశేఖర్.ఆదిమూలం రాజీనామాతో ఉప ఎన్నిక వస్తే జె.డి.రాజశేఖర్‌కే టిక్కెట్ దక్కే అవకాశం ఉంది.అయితే రాజకీయ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు.రాజశేఖర్‌కి బదులు రేసులో ఎవరు ముందుకొచ్చినా ఆశ్చర్యపడాల్సిన అవసరం ఉండకపోవచ్చు.ఇక సత్యవేడులో ఉప ఎన్నిక వస్తే వైసీపీ వ్యూహం ఎలా ఉండబోతోంది అనేది కూడా ఆసక్తికరంగా మారింది.లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆదిమూలం వైసీపీకి తిరిగి వచ్చేస్తే ఆయనకే టిక్కెట్ ఇస్తారా లేక మొన్నటి ఎన్నో పోటీ చేసిన రాజేష్‌కి రిజర్వ్ చేస్తారా అనేది అనుమానంగా ఉంది.మొన్నటి ఎన్నికలలో దారుణంగా ఓడిపోయిన వైసీపీ, సత్యవేడుకు కనుక ఉప ఎన్నిక వస్తే ఈ స్థానాన్ని సొంతం చేసుకోవడానికి విశాఖ తరహాలో ప్రణాళికలు రచించక తప్పదు.అధికారంలో ఉన్న టీడీపీని దెబ్బకు దెబ్బ కొట్టాలంటే వైసీపీ కూడా క్లీన్‌చిట్ ఉన్న అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకోవాలి.అలా అయినా ఒక ఎమ్మెల్యే స్థానాన్ని పెంచుకోగలుగుతుంది.ఇదంతా జరగాలంటే ఆదిమూలం రాజీనామా చేయాలి.కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో ఏమి జరుగుతుందోనని అందరూ ఉత్కంఠగా చూస్తున్నారు.

# రాజమండ్రిలో చిరుత కలకలం.. భయాందోళనకు గురైన స్థానికులు..



అమరావతి : తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో చిరుత కలకలం సృష్టించింది. నగర శివారులో చిరుత పులి సంచారంతో జనం హడలిపోయారు. లాలా చెరువు హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలోని ఒక కార్యాలయం సీసీ కెమెరాలు రికార్డ్ అయ్యాయి.చిరుత పులి అడుగుజాడలు సీసీ కెమెరాల్లో రికార్డు అవ్వడంతో అటవీ శాఖ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు.పులి సంచరించినట్టు సీసీ కెమెరా దృశ్యాలతో నిర్ధారణకు రావడంతో స్థానిక ప్రాంతంలో ఉన్న ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. చిరుతను పట్టుకునేందుకు ఫారెస్ట్ అధికారులతో పాటు.. ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు అధికారులు. చిరుత తిరుగుతుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. స్థానిక పంచాయతీ అధికారులు, వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు.. చిరుత సంచారంపై రాజానగరం ప్రజలను అప్రమత్తం చేశారు ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ. దివాన్ చెరువు, హౌసింగ్ బోర్డు కాలనీ, శ్రీరామ్‌పురం

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్..

హైదరాబాద్ : కాంగ్రెస్ అధిష్ఠానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ ను నియమించిన సంగతి తెలిసిందే. మహేశ్ కుమార్ గౌడ్ నియామకాన్ని నేతలు స్వాగతించారు.మొదటి నుంచి పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన మహేశ్ కుమార్ గౌడ్ కు మంచి పదవి దక్కిందన్నారు. తాజాగా మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. తను పీసీసీ అధ్యక్షుడిగా ఎంపికయ్యేందుకు సహకరించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ మరింత బలపడడానికి కృషి చేస్తానని చెప్పారు. అయితే గత కొంత కాలంగా పీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారని చర్చ జరిగింది. పీసీసీ రేసులో మహేశ్ కుమార్ గౌడ్, మధుయాష్కీ గౌడ్, బలరామ్ నాయక్, సంపత్ కుమార్, అడ్లూరి లక్ష్మణ్, జగ్గారెడ్డితో పాటు పలువురు ఉన్నారు. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం మహేశ్ కుమార్ గౌడ్ వైపు మొగ్గు చూపింది. ప్రస్తుతం మహేశ్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా ఉన్నారు. బీసీ నేతకు పీసీసీ పదవి ఇవ్వడంపై బీసీ సంఘాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. NSUI నుంచి పీసీసీ చీఫ్ గా మహేశ్ కుమార్ గౌడ్ ఎదిగారు. ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్నారు. నిజామాబాద్ బీసీ నేతగా మహేష్ కుమార్ గౌడ్ కు మంచి గుర్తింపు ఉంది. ఇప్పటి వరకు పీసీసీ బాధ్యతలు చూస్తున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు ఫ్రీ కానున్నారు. మహేష్ కుమార్ గౌడ్‌ను పీసీసీ చీఫ్‌గా ఎంపిక చేయడంలో సామాజిక న్యాయంతో పాటు ప్రాంతీయ న్యాయం జరిగిందని అంచనా వేస్తున్నారు. దక్షిణ తెలంగాణకు చెందిన రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి ఇస్తే.. ఉత్తర తెలంగాణ నుంచి మహేష్ కుమార్ గౌడ్‌కి పీసీసీ చీఫ్ ఇచ్చినట్లు పేర్కొంటున్నారు.

# "మోసం చేసినందుకే దేవుడు శిక్షించాడు" -వినేష్ ఫోగట్ పై బ్రిజ్ భూషణ్ షాకింగ్ కామెంట్స్..!




అమరావతి : పారిస్ ఒలింపిక్స్ లో తృటిలో పతకం కోల్పోయిన మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ ఆ తర్వాత ఆటకు గుడ్ బై చెప్పి తాజాగా రాజకీయాల్లో ఎంట్రీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆమెను హర్యానా అసెంబ్లీ ఎన్నికల బరిలో దింపింది.దీంతో వినేష్ ఫోగట్ గతంలో పోరాడిన రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ ఆమెను టార్గెట్ చేశారు. వినేష్ ఒలింపిక్ పతకం కోల్పోవడంపై బ్రిజ్ భూషణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.జులనా నుండి రాబోయే హర్యానా అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థిగా ఫోగట్ బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో ఆమె ఒకప్పుడు పోరాడిన బ్రిజ్ భూషణ్ తిరిగి ఆమెను టార్గెట్ చేశారు. ఓ క్రీడాకారిణి ఒక్క రోజులో రెండు బరువు కేటగిరీల్లో ట్రయల్స్ ఇవ్వగలరా అని వినేష్ ఫోగట్ ను బ్రిజ్ భూషణ్ ప్రశ్నించారు. ఓసారి బరువు తూకం తర్వాత ట్రయల్స్ ను ఆపగలరా అని కూడా అడిగారు. కాబట్టి మీరు రెజ్లింగ్ లో గెలవలేదని, మోసం చేసి అక్కడికి వెళ్లారని, అందుకే దేవుడు శిక్షించాడని బ్రిజ్ భూషణ్.. వినేష్ ఫోగట్ పై షాకింగ్ కామెంట్స్ చేశారు.వాస్తవానికి క్రీడారంగంలో హర్యానా దేశానికి ఓ కిరీటం లాంటిదని, కానీ రెజ్లర్లు రెండున్నరేళ్లుగా రెజ్లింగ్ ను ఆపేశారని, బజరంగ్ ట్రయల్స్ లేకుండానే ఆసియా క్రీడలకు వెళ్లింది నిజం కాదా అని బ్రిజ్ భూషణ్ ప్రశ్నించారు. తాను ఎప్పటికీ అమ్మాయిలను అగౌరవపరచనని, అలా వారిని అగౌరవపర్చింది మాత్రం వినేష్, భజరంగ్ పూనియానే అని బ్రిజ్ భూషణ్ ఆరోపించారు. వీరిద్దరినీ చేర్చుకున్న కాంగ్రెస్ పార్టీ ఏదో ఒకరోజు పశ్చాత్తాపపడాల్సి వస్తుందన్నారు.

# టీటీడీ సరికొత్త రికార్డ్..!



అమరావతి : తిరుమలలో భక్తుల తాకిడి తగ్గింది. కొద్ది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కురుస్తోన్న భారీ వర్షాల పెద్ద ఎత్తున రైలు సర్వీసులు రద్దు కావడం, అనేక చోట్ల రోడ్లు, వంతెనలు తెగిపోవడం, జనజీవనం స్తంభించిపోవడం..వంటి కారణాలు భక్తుల రోజువారీ సంఖ్యపై ప్రభావాన్ని చూపాయి.ఈ నెల 3, 4 తేదీల్లో శ్రీవారిని దర్శించుకున్న వారి సంఖ్య 60 వేల లోపే ఉండటం దీనికి నిదర్శనం. 3వ తేదీన 57,817, 4వ తేదీన 57,390 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 5వ తేదీ నాడు ఈ సంఖ్య స్వల్పంగా పెరిగింది. 61,142 మంది శ్రీవారి దర్శనం చేసుకున్నారు. 6వ తేదీ నాటికి మళ్లీ తగ్గింది.శుక్రవారం నాడు 58,100 మంది ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు. వారిలో 20,817 మంది తలనీలాలను సమర్పించుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 3.39 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వ దర్శనానికి ఆరు నుంచి ఎనిమిది గంటల సమయం పట్టింది.కాగా- ఆగస్టులో 22.42 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. హుండీ ద్వారా 125.67 కోట్ల రూపాయల మేర ఆదాయం అందింది. హుండీ ద్వారా అందే రెవెన్యూ మరోసారి 100 కోట్ల రూపాయలను దాటడం ప్రాధాన్యతను సంతరించుకుంది.అదే సమయంలో- 1.06 కోట్ల శ్రీవారి లడ్డూలను భక్తులకు విక్రయించినట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. అలాగే- 24.33 లక్షల మంది అన్నప్రసాదాన్ని స్వీకరించారు. 9.49 లక్షల మంది భక్తులు తమ ?తలనీలాలను శ్రీవారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.రెండు సంవత్సరాల కాలంలో క్రమం తప్పకుండా టీటీడీకి అందే హుండీ ఆదాయం 100 కోట్ల రూపాయలను అధిగమిస్తూ వస్తోంది. కిందటి ఏడాది ఏప్రిల్‌లో గరిష్ఠంగా 140 కోట్ల రూపాయల ఆదాయం వచ్చింది.

# జగన్ కు బుద్ధి మాత్రం మారలేదు, వైసీపీలో గురువుకు తగ్గ శిష్యులు, మంత్రి ఫైర్



అమరావతి : గత ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అరాచక పాలన సాగించిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి విపత్తు సమయంలో కూడా సైకోలాగా ప్రవర్తిస్తున్నారని, అవివేకంతో అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎమ్ డీ.

**ఫరూక్ మండిపడ్డారు.**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిద్రాహారాలు మాని మంత్రివర్గంతో, సంబందిత అధికారులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ వరద బాధితులను ఆదుకునేందుకు యుద్ధ ప్రతిపాదికన పనులు చేయిస్తుంటే మాజీ సీఎం జగన్ సీఎంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ సైకో తత్వాన్ని ప్రదర్శిస్తున్నారని, కావాలనే వైసీపీ నాయకులను రెచ్చగొట్టించి కూటమి ప్రభుత్వంపైన లేనిపోని నిందలు వేస్తున్నారని మంత్రి ఎన్ఎం డీ ఫరూక్ ధ్వజమెత్తారు.వైసీపీ నాయకులకు సిగ్గు,శరం ఉంటే వరద సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలకు చేతనైన సహాయం చేసి వారికి న్యాయం చేయాలని, చంద్రబాబు ప్రభుత్వంలో లోపాలు ఏమైనా ఉంటే వాటికి ప్రజలు వివరించాలని మంత్రి ఫరూక్ వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. చంద్రబాబు ప్రభుత్వం వరద బాధితులకు ఎలాంటి కష్టం రానివ్వకుండా వారిని ఆదుకుంటుంటే ఏం చెయ్యాలో తెలీక పిచ్చిపట్టిన వైసీపీ నాయకులు బురద రాజకీయాలు చేస్తున్నారని మంత్రి ఫరూక్ మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు గతంలో ఎప్పుడు ఏ సమస్యల్లో ఉన్నా ప్యాలస్ నుండి బయటకు రాకుండానే ఐదు సంవత్సరాలు కాలం గడిపేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ కి ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు పరిష్కరించే ధైర్యం లేదని, ఇప్పుడు ఆయన బాటలోనే ఆ పార్టీ నాయకులు పయనిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం గడిపేస్తున్నారని మంత్రి ఫరూక్ ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వరద సహాయక చర్యల్లో పాల్గొనలేదని వైసీపీ నాయకులు చేసిన ఆరోపణలపై మంత్రి ఫరూక్ స్పందించారు.వైసీపీ నాయకుల ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇప్పటికే వివరణ కూడా ఇచ్చారని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. అయినా కూడా పవన్ కల్యాణ్ మీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఉప ముఖ్యమంత్రి నిత్యం అధికారులతో సమావేశాలు నిర్వహించి వరద సహాయక చర్యల్లో పాల్గొని ఎలాంటి చర్యలు తీసుకోవాలని విషయంలో ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తున్నారని, ఆ విషయం వైసీపీ నాయకుల కంటికి కనబడటం లేదా అంటూ మంత్రి ఫరూక్ వైసీపీ నాయకులను ప్రశ్నించారు.వరద బాధితులను ఆదుకోవడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ తో సహా ఆ పార్టీ నాయకులు ఎంతెంత విరాళాలు ఆంధ్రప్రదేశ్ సీఎం సహాయ నిధికి అందించారు అంటూ వివరాలు చెప్పడానికి బహిరంగ చర్చకు రావాలని మంత్రి ఫరూక్ వైసీపీ నాయకులకు సవాల్ విసిరారు. అంతకు ముందు విజయవాడలో వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి ఫరూక్ పర్యటించి అక్కడ సహాయ చర్యల్లో పాల్గొని స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ముస్తఫా మసీదు వీధి, డాబా కోట్ల రోడ్డు, అజిత్ సింగ్ నగర్ తదిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి ఫరూక్ ఇక్కడి మసీదులను పరిశీలించి ఎంత నష్టం జరిగిందనే వివరాలు తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద ప్రవాహం ఎక్కువగా ఉండడంతో మంత్రి ఫరూక్ ట్రాక్టర్ లో పర్యటించారు. ఇదే సమయంలో వరద బాధితులకు తాగునీళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు తదితర ఆహార పదార్థాలను మంత్రి ఫరూక్ పంపిణీ చేశారు.మసీదుల వారీగా దెబ్బతిన్న సామాగ్రి, పరికరాలు నష్టాలపై అంచనా వేసి ఒక నివేదిక ఇవ్వాలని మంత్రి ఫరూక్ మైనారిటీ శాఖ సీఈవోను ఆదేశించారు.

# ఆ వంద మందిని తోలుతీస్తా - అఖిలప్రియ మాస్ వార్నింగ్..!



అమరావతి : ఏపీలో రెడ్ బుక్ రాజకీయం సంచలనంగా మారుతోంది. లోకేష్ రెడ్ బుక్ లో పేర్లు ఉన్నవారికి శిక్ష తప్పదని పదే పదే హెచ్చరిస్తున్నారు. వైసీపీ నేతలు రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన సాగుతోందని విమర్శిస్తున్నారు.ఇదే సమయంలో మాజీ మంత్రి అఖిల ప్రియ సైతం రెడ్ బుక్ పేరుతో హెచ్చరికలు చేస్తున్నారు. తన దగ్గర రెడ్ బుక్ ఉందని, అందులో ఉన్న వంద మంది తోలుతీస్తానని హెచ్చరించారు. ఎవరినీ వదలి పెట్టను అంటూ అఖిల చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

**అఖిల సంచలనం**

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ తన ప్రత్యర్థులకు హెచ్చరిక చేసారు. తన వద్ద కూడా రెడ్ బుక్ ఉందన్నారు. అందులో వంద మంది పేర్లు ఉన్నాయని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే వారి తోలు తీస్తామని ఎన్నికల ముందే చెప్పానని గుర్తు చేసారు. ఇప్పుడు వారిని వదిలేది లేదని హెచ్చరించారు. తాను సౌమ్యంగా ఉంటానని అనుకోవద్దని..వారి లెక్కలు తేల్చటం ఖాయమని స్పష్టం చేసారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో చాలా మందిపైన తప్పుడు కేసులు పెట్టి వేధించిందని విమర్శించారు.

**రెడ్ బుక్ - హెచ్చరిక**

తనను ఇబ్బంది పెట్టిన వంది మంది తన రెడ్ బుక్ లో ఉన్నారని అఖిల వెల్లడించారు. ఇప్పుడు తన కారణంగా ఆ వంద మంది ఇబ్బందులు పడటం ఖాయమన్నారు.వారి పైన లీగల్ గా కేసులు పెట్టిస్తానని స్పష్టం చేసారు. మాజీ ఎమ్మెల్యే గంగుల బీజేంద్ర రెడ్డిపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. డిగ్రీ కాలేజీ తీసుకువచ్చానని బిజేంద్రనాథ్ రెడ్డి చెప్పుకుంటున్నారని.. కానీ ఇక్కడ ఎలాంటి వసతులు లేవని విమర్శించారు. టాయిలెట్స్ కూడా సరిగా లేవన్నారు. స్వీపర్స్ చేయాల్సిన పనులు కూడా విద్యార్థులే చేసుకుంటున్నారని చెప్పారు.

**టార్గెట్ వైసీపీ**

గంగుల బిజేంద్రారెడ్డి మీకు ప్రతిపక్ష హోదా కూడా లేదన్నారు. కేవలం ఓటరువి మాత్రమేనని వ్యాఖ్యానించారు. తాను అక్రమ వసూళ్లు చేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే చేసిన ఆరోపణల పైన స్పందించారు. ఈ ఆరోపణల పైన బహిరంగ చర్చకు మీడియా సమక్షంలోనే సిద్ధమని సవాల్ చేసారు. ఇక..కర్నూలు జిల్లాలో మారుతున్న ప్రస్తుత రాజకీయ సమీకరణాల వేళ అఖిలప్రియ చేసిన హెచ్చరిక రాజకీయంగా సంచలనంగా మారుతోంది.

# ప్రకాశం బ్యారేజీకి రిపేర్లు: భారీ వర్షంలోనూ..!




అమరావతి : వారం రోజుల కిందట సంభవించిన భారీ వర్షాలు, వరదల వల్ల రెండు తెలుగు రాష్ట్రాలను అల్లకల్లోలానికి గురయ్యాయి. దారుణంగా దెబ్బతిన్నాయి.పలు ప్రాంతాలు నీట మునిగాయి. పల్లెలు, పట్టణాలు అనే తేడా ఉండట్లేదు. నదులు, చెరువులు ఏకం అయ్యాయి. జనావాసాలన్నీ జలమయం అయ్యాయి.ప్రత్యేకించి- రాజధాని అమరావతి ప్రాంతం మొత్తం నీట మునిగింది. విజయవాడలో ఇదే పరిస్థితి నెలకొంది. కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లో వరద ఉధృతి నెలకొంది. వేలాదిమందిని ముంపు ప్రాంతాల నుంచి సురక్షిత ప్రదేశాలకు తరలించారు అధికారులు.భారీ వర్షాలు, వరదల బారి నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటోంది విజయవాడ. అనేక ప్రాంతాల్లో వరద నీరు తొలగిపోయింది. అయినప్పటికీ- నీట మునిగిన సింగ్ నగర్, ఆంధ్రప్రభ కాలనీ, జక్కంపూడి, యనమలకుదురు, సితార సెంటర్, వాంబే కాలనీ, కబేళా సెంటర్, చిట్టినగర్, రాజరాజేశ్వరి పేట.. వంటి చోట్ల కొత్త ఇబ్బందులు తలెత్తాయి.ఆయా కాలనీలన్నీ బురదమయం అయ్యాయి. దాదాపు అన్ని ఇళ్లల్లో బురద పేరుకుపోయింది. నివాసాలన్నీ బురదకొట్టుకుపోయాయి. వాటిని శుభ్రం చేసుకోలేక బాధితులు సతమతమౌతున్నారు. గృహోపకరణాలన్నీ కూడా ఎందుకు ఉపయోగపడని విధంగా మారాయి.విజయవాడ వరద ముంపునకు ప్రధాన కారణం బుడమేరు. దీనికి మూడు చోట్ల గండ్లు పడ్డాయి. మరో 16 చోట్ల చిన్న గండ్లు ఏర్పడ్డాయి. ప్రస్తుతం ఆయా గండ్లను అధికారులు పూడ్చివేశారు. అయిదు రోజులుగా నిరంతరాయంగా ఈ గండ్ల పూడ్చివేత పనులు కొనసాగాయి.ఇదిలావుండగా.. వరద ప్రవాహం ధాటికి భారీ ఫిషింగ్ బోట్లు కొట్టుకుని వచ్చి ఢీ కొట్టిన ఘటనలో దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్ల మరమ్మతు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వరదల వల్ల కొట్టుకుపోయిన గేట్ల కౌంటర్ వెయిట్ కాలమ్స్‌ను కొత్తగా నిర్మిస్తోన్నారు. ఇనుప కాలమ్‌ను ఏర్పాటు చేస్తోన్నారు. క్రేన్ల సహాయంతో వాటి పనులు చేపట్టారు.

# ఆర్మీపై ప్రశంసలు కురిపించిన నారా లోకేష్, గండ్లు పూడ్చివేత పనులు



అమరావతి : భారీ వర్షాలు, వరదల ముంచెత్తిన విజయవాడ నగరాన్ని సాదారణ స్థితి తీసుకురావడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. విజయవాడను ముంచెత్తడానికి కారణమైన బుడమేరు గండి పూడ్చివేత పనులు దాదాపు 95 శాతం పూర్తి అయ్యాయని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ చెప్పారు.శనివారం బుడమేరు మూడో గండి పూడ్చవేత పనులను మంత్రి నారా లోకేష్ పరిశీలించారు.బుడమేరు గండి పూడ్చివేత పనులు పరిశీలిస్తున్న అధికారుల నుండి మంత్రి నారా లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు పూర్తి చేసి ఇక ముందు ఇలాంటి సమస్య ఎదురు కాకుండా చూస్తామని మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు. సైన్యం సహాయంతో బుడమేరు గండి పూడ్చివేత పనులు జరిగాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడు సంఘటనా స్థలంలోనే ఉంటూ బుడమేరు గండి పూడ్చివేత పనులు పరిశీలిస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు.గండి పడిన ప్రాంతంలోని దిగువకు వెళ్తున్న ప్రవాహ పరిస్థితిని మంత్రి నిమ్మల రామానాయుడు ఇదే సందర్భంలో మంత్రి నారా లోకేష్ వివరించారు. బుడమేరు గండ్లను పూడ్చి వేయడానికి ఆర్మీ పూర్తి సహాయక సహకారాలు అందించిందని, సంబంధిత అధికారులు కష్టపడి పని చేస్తున్నారని, మంత్రి నిమ్మల రామానాయుడు దగ్గరుండి ఆ పనులను పర్యవేక్షిస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు.వరద బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తులు అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు కూడా శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ అన్నారు. విజయవాడలోని వరద బాధిత ప్రాంతాల్లో ప్రజలకు ఆహారం, తాగునీరు, నిత్యవసర వస్తువుల కిట్లు అందించడానికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మంత్రి నారా లోకేష్ వివరించారు.బుడమేరు గండ్ల పూడ్చివేత పనుల గురించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకుంటున్నారు. విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కొందరుమంత్రులు, టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు పర్యటిస్తూ సహాయక చర్యల్లో బాదితులకు తమ వంతు సహకారం అందిస్తున్నారు.

# బుడమేరు గండ్లన్నీ పూడ్చివేత-మళ్లీ బెజవాడలో భారీ వర్షం..!



అమరావతి : ఏపీలోని విజయవాడను తాజాగా భారీ వర్షాలు, వరదలు ముంచెత్తాయి. ఓవైపు కృష్ణానదికి వచ్చిన వరద, మరోవైపు బుడమేరు కాలువకు పడిన గండ్లూ నగర వాసులకు ప్రత్యక్ష నరకం చూపించాయి.ముఖ్యంగా బుడమేరు కాలువకు మూడు చోట్ల పడిన గండ్లతో నగరంలోకి భారీగా వరద నీరు చేరి పలు కాలనీలు జలమయం అయ్యాయి. దీంతో లక్షలాది మందిపై ఈ ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో గత కొద్ది రోజులుగా బుడమేరు కాలువకు మరమ్మత్తులు చేస్తున్నారు.బుడమేరు కాలువకు పడిన మూడు గండ్లను ఒక్కొక్కటిగా పూడ్చే పనులు ప్రారంభించిన ప్రభుత్వం ఇవాళ వాటిని పూర్తి చేసింది. నిన్నటికే రెండు గండ్లూ పూడ్చేసిన అధికారులు.. ఇవాళ ఆర్మీ సాయంతో మూడో గండినీ పూడ్చేశారు. ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో మంత్రులు, అధికారులు, ఆర్మీ సిబ్బంది కలిసి సంయుక్తంగా ఆ ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేశారు. దీంతో ఇక నగరానికి బుడమేరు వరద నీరు రాకుండా అడ్డుకట్ట పడినట్లయింది. అయితే ఇప్పటికే నగరంలోకి వచ్చిన వరద నీటిని తోడాల్సి ఉంది.మరోవైపు ఇవాళ ఉదయం బుడమేరు గండి పూడిక పూర్తవుతున్న సమయంలోనే నగరంలో భారీ వర్షం కురిసింది. ఓవైపు నిన్నటి నుంచి పెరుగుతున్న బుడమేరు వరదకు తోడు ఇవాళ భారీ వర్షం కురవడంతో జనం ఆందోళనకు లోనయ్యారు. అయితే కాసేపటికే వర్షం తెరిపినిచ్చింది. దీంతో జనం కూడా ఊపిరిపీల్చుకున్నారు. ఇప్పుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యల్ని

# Suspects' Footprints Found in RG Kar Rooms After 3D Mapping by CBI




Kolkata: It has almost been a month since the brutal rape and murder of a trainee doctor at the RG Kar Medical College and Hospital and the investigations by the Central Bureau of Investigation (CBI) continue.Latest developments in the investigation reveal that the footprints of Abhaya among other people and blood stains have also been found in the specific rooms.CBI Does 3D Mapping in Room of RG Kar Medical College and HospitalAs per RBangla, the Central Bureau of Investigation (CBI) has done a 3D mapping of three rooms of RG Kar Medical College and Hospital, where the heinous Kolkata Rape and Murder Case had taken place.The 3D mapping of the rooms has been done using two types of chemicals - Luminol and Hydrogen Peroxide.

**Footprints of Abhaya, Blood Stains Found after 3D Mapping**

Following the 3D mapping by CBI in the Kolkata Rape and Murder Case, it has been revealed that footprints of several suspects have been found in the rooms in question. These footprints include that of Abhaya also, the trainee doctor who was raped and murdered in the seminar room of the RG Kar Medical College and Hospital.Along with the footprints of Abhaya, blood stains have also been found. The CBI is continuing with its investigation as protests across the country and abroad continue, seeking Justice for Abhaya.Till now, a total of six arrests have been made in the Kolkata Rape and Murder Case and the RG Kar Financial Irregularities Case together. These include the main accused in the trainee doctor's rape and murder Sanjoy Roy, the former principal of RG Kar, Sandip Ghosh and his close aides including Biplav Singha among others.

**Heartbreaking Open Letter Penned by Abhaya's Mother**

On Teacher's Day, Abhaya's mother penned an emotional and heartbreaking letter, addressed to the society, seeking help in her fight for justice.Through the letter, she has sought support from the society in the fight for justice. On the occasion of Teachers' Day, September 5, she wrote in the letter, 'I am the mother of the poor deceased... Today on Teachers' Day, I salute all the teachers on behalf of my daughter. Since childhood, her dream was to become a doctor. You were the driving force behind that dream.' She further said that we have been with her as her guardians, she herself worked very hard. But I think, because she got good teachers like you, she was able to fulfill her dream of becoming a doctor.'Then came the matter of degree, my daughter used to say, 'Mom, I don't need money, I just want a lot of degrees in front of my name and I want to cure as many patients as possible.' Referring to the day of the incident, she further said, "Even on that day when she went out of the house, she had served many patients in the hospital. During duty, the miscreants killed her and her dreams were brutally strangled. The dream of becoming a gold medalist in MD written that night is still incomplete. Even after this heinous incident, full preparations were made by the hospital administration and officials to erase all the evidence."The mother of the deceased wrote in the last part of the letter, "Being a mother, it is a humble request to all the teachers, doctors, health officials, nursing staff of the medical college that if you have any information and evidence, please bring it forward because I feel that the silence of some good people boosts the morale of the criminals. With the message of standing with the movement of the medical society and the common people and on Teacher's Day, everyone."

# Pakistan Army finally confesses its involvement in the 1999 Kargil War against India, first public admission after 25 years

On Friday (6th September 2024), the Pakistan Army finally confessed its culpability in the 1999 Kargil War. Notably, it is the first time that the Pakistan Army has publicly accepted its involvement in the Kargil War.This comes nearly 25 years after countless Pakistan Army personnel infiltrated and occupied mountain peaks, in an act of betrayal to India's bus outreach to improve diplomatic ties with the Islamic Nation.On Friday, the Pakistan Army Chief General Asim Munir delivered an address on its defence day. During his address, the Pakistan Army Chief said, "1948, 1965, 1971 or Kargil war between India and Pakistan, or Siachen, many have sacrificed themselves in them".It is pertinent to note that while the Pakistani mediareports have completely omitted his reference and remarks on the Kargil War, he could be heard "lauding" Pakistani soldiers for so-called brave acts during several wars with India including Kargil at around 1:40 minutes into this video.Till 6th September 2024, the Pakistani Army had never publicly and officially accepted its direct involvement in the Kargil War. Incidentally, when the Kargil war broke out, Islamabad often referred to the infiltrators as "Kashmiri freedom fighters" or "mujahideen", while denying their direct military involvement.The Islamic nation maintained that the Pakistan forces were 'actively patrolling' while "tribal leaders" were occupying the heights.Former Indian High Commissioner to Pakistan, Ajay Bisaria told WION, "It is well accepted that the Kargil misadventure did not help Pakistan and was Musharraf's folly, executed by him and a cabal of four generals. Nawaz Sharif has openly criticised it."Earlier, only the retired Pakistani officials had accepted the involvement of their country's army in the mountainous war against India. These retired officials included Lt Gen (retd) Shahid Aziz. After he retired from the forces, he openly revealed the role of regular Pakistani troops in the Kargil misadventure.Aziz described the operation as a "four-man show" which was kept secret from other military commanders. According to the retired Pakistani official, the Kargil operation was known only to Gen Pervez Musharraf, chief of general staff Lt



Gen Mohammad Aziz, FCNA (Force Command Northern Areas) commander Lt Gen Javed Hassan, and 10-Corps commander Lt Gen Mahmud Ahmad.Ajay Bisaria further explained, "The Pakistan army's direct involvement in Kargil is well established and accepted in Pakistani writings, including the book by Naseem Zehra, which is based on interviews with Pakistani generals". Furthermore, Nawaz Sharif who was Pakistan's PM during the Kargil war, also acknowledged the country's role. However, he also admitted Pakistan military's role only after he left office. He admitted that Pakistan had violated the 1999 Lahore Declaration, which he had signed with Indian Prime Minister Atal Bihari Vajpayee.

# Sidhu Moosewala's father Balkaur Singh quits BJP, set to join Congress



Sirsa: Former Haryana MLA Balkaur Singh resigned from the Bharatiya Janata Party (BJP) on Saturday, expressing his intention to join the Congress party.Singh submitted his resignation letter to BJP Haryana state president Mohanlal Badoli, stating that despite his unwavering support for the party during challenging times, he had not received the respect he deserved."I have worked wholeheartedly for the party and kept the flag of BJP high in difficult circumstances, despite this, I did not get the respect in the organisation or a government post," said the former MLA.Balkaur Singh openly criticised BJP's candidate Rajendra Desujodha, recalling the serious accusations that former Chief Minister Manohar Lal Khattar had levelled against him in 2019."CM Manohal Lal had made serious allegations against him that he sells drugs, his family sells drugs, and even bullets were fired in the village. We did not know this before. The ticket given by the Bharatiya Janata Party is wrong. I have also asked the senior leaders of the party that he (Rajendra Desujodha) was rejected by calling him a drug smuggler, what are you saying about me? I and the people of my constituency are saddened by this," he added.Singh also targeted the BJP over its unfulfilled promises regarding drug control, noting that no measures had been taken against Desujodha, despite the party's claims of fighting drug abuse in the state and seizing the property of smugglers."Now let's see what action is taken against the candidate who has been made, what investigation of his property is done." the former MLA said.The former MLA is set to join the Congress party after going to Delhi.

# Centre discharges Puja Khedkar from IAS with immediate effect: Sources

The Central government has discharged Puja Khedkar from Indian Administrative Service (IAS) with immediate effect, news agency PTI said quoting official sources. "Khedkar has been sacked under Rule 12 of IAS (Probation) Rules, 1954, with immediate effect," the sources said.As per the rules, the central government holds the right to discharge probationers from service if they fail "to pass the re-examination..." or "if the central government is satisfied that the probationer was ineligible for recruitment to the Service or is unsuitable for being a member of the Service", among others.The Union Public Service Commission (UPSC) had, on July 31, cancelled her candidature and debarred her from future exams. Khedkar allegedly misrepresented information in her application for the UPSC Civil Services Examination, 2022 to get



reservation benefits. She has been accused of cheating and wrongly availing Other Backward Classes (OBC) and disability quota benefits.On September 5, Khedkar told Delhi High Court that she was willing to get herself medically examined in All India Institute Of Medical Sciences (AIIMS), after the city police claimed that one of her disability certificates may be "forged" and "fabricated"."I am willing to get myself medically examined. First they say I changed my name. Now they say disability is questionable. I am willing to go to AIIMS," the senior counsel appearing for Khedkar said.Puja Khedkar was serving as a probationary IAS officer in her cadre state Maharashtra.She was earlier transferred from Pune to Washim over alleged misuse of power. It was alleged that Khedkar had been using a red-blue beacon, VIP number plates and a 'Government of Maharashtra' sticker on her privately-owned Audi sedan - unauthorised under the Motor Vehicles Act.According to various reports, she even demanded facilities which are not meant for probationary officers in the IAS. According to a report submitted by Pune collector Suhas Diwse to the General Administration Department, Khedkar had demanded a separate cabin, car, residential quarter and a peon even before joining the duty as a trainee on June 3.

# With 6 Nominated Members, BJP-Led NDA Secures Majority In Rajya Sabha

New Delhi: The BJP-led NDA has a slender majority in Rajya Sabha with the support of six nominated members, which would help the party get the nod for key legislations such as the Waqf (Amendment) Bill.After the recent by-elections, the Upper House has an effective strength of 234, with the BJP having 96 members of its own.The number of NDA MPs is 113. Six nominated members, who usually cast their vote with the government, take the strength of the NDA to 119, two more than the current halfway mark of 117.The Congress has 27 members in the Upper House and its allies add another 58,



taking the opposition alliance numbers to 85.Among the key fence-sitters are the YSR Congress Party with nine members and the BJD with seven members.There are four AIADMK members, three Independents and other MPs from smaller parties who are not aligned to either of the two major groups.Four seats from Jammu and Kashmir in the Upper House are vacant as the Union Territory is yet to get its first legislative assembly. This reduces the effective strength of the Rajya Sabha to 241.There are 11 vacancies in total: Jammu and Kashmir (4), Andhra Pradesh (4), Nominated (4), Odisha (1).Two members of the YSRCP and one member of the BJD have quit as Rajya Sabha MPs recently.The BJD member -- Sujeet Kumar -- has since joined the BJP, which is expected to win the bypoll to the seat as it has the numbers in the Odisha assembly.The two YSRCP members -- M Venkataramana Rao and B Masthan Rao -- quit their membership of the upper house last month. They are expected to join the TDP, a BJP ally that is the ruling party in Andhra Pradesh.The BJP's allies in the Upper House include the Janata Dal (United), Nationalist Congress Party, Janata Dal (Secular), Republican Party of India (Athawale), Shiv Sena, Rashtriya Lok Dal, National People's Party, PMK, Taamil Manila Congress and the United People's Party Liberal (UPPL).

## Chargesheet Confirms Shocking Details of Darshan's Live-In Relationship with Pavithra Gowda



The investigation into Renukaswamy's murder is nearing its end. The police have filed a detailed 3,991-page charge sheet with the court.Recent developments include examining the mobile phones of Darshan and Pavithra Gowda, linked to the case. Notably, personal photos of actor Darshan found on Pavithra Gowda's phone reveal their affair.In the first photo, Darshan and Pavithra Gowda pose in traditional attire. Pavithra, wearing a vibrant yellow silk saree with a blue blouse, radiates elegance. Darshan, in a charming yellow kurta and crisp white pants, complements her look. The flowery garlands around their necks enhance the image, suggesting a strong and lively bond between the pair.

**Here's a photo of Darshan and Pavithra:**The Bengaluru Police are reportedly investigating the connection between Darshan and Pavithra due to a photograph showing them in an embracing posture. Additionally, another image of the duo, adorned with garlands and seated together, has sparked widespread public discussion. In recent news, the Deputy Commissioner of Police personally investigated Darshan and Pavithra's relationship. During questioning, Darshan revealed that they are not married but are in a live-in relationship. The report also includes details about Darshan and Pavithra Gowda.On Thursday, a detailed chargesheet consisting of 3,991 pages was handed over by the Bengaluru Police in relation to the Renukaswamy murder case. Notably, well-known Kannada actor Darshan Thoogudeepa and his associate Pavithra Gowda are mentioned in the document.The police reports suggest that Renukaswamy, an ardent fan of actor Darshan, is under suspicion for allegedly sending derogatory messages and indecent photos to Pavithra Gowda. It is believed that his actions stemmed from the belief that she was disrupting the actor's family. In support of these allegations, the Bengaluru Police have presented a range of evidence, including crime scene photos, forensic results from bloodstains on the actor's clothing and traces on Pavithra's footwear, as well as other situational evidence. All of these details were submitted to the 24th Additional Chief Metropolitan Magistrate Court.

# A child asked Narayan Murthy- How can I become like you?

When a child asked Infosys cofounder Narayana Murthy what he needed to do to become like him, he answered in his own style. People applauded him after hearing this.Infosys owner, NR Narayana Murthy told a good thing to school children a few days ago. A child asked how he could also be so successful. Murthy said that the most important thing is that we move forward and do something good for the country. He said that children do not need to copy him, rather they should do even better things for the country. Let's know in detail..

The child asked- How can I become like you?

When a 12-year-old boy asked Murthy, 'What should we do so that we can become like you?' Murthy replied, 'I don't want you to become like me...I want you to become better than me so that the country can do good.'

Narayana Murthy told 5 lessons

- Murthy spoke to the seventh and eighth-class children of Mount Everest School for an hour. During this time he told five very important things from his life. He told how he lived in a small house and his father made him very disciplined. Murthy also told how important it is to use time properly and always try to become better. These things made him very successful in his studies.

- Murthy's mother taught him another very important thing: the joy of giving. Murthy told how she shared her scholarship money with her brother. She had learned this from Karna of Mahabharata. This taught her to be kind and generous.

- Murthy also talked about how important it is to be a citizen and fulfill your responsibilities. He shared one thing he learned from his headmaster. He said that we should take care of and respect the things we share. This thing helped him a lot in setting up and running Infosys.

- Murthy also talked about teamwork and leadership. He told how he made a mistake at IIM-Ahmedabad and learned a very important thing from it. He said that one should look beyond the mistakes of a person. He also said that it is very important to take responsibility for mistakes and share success with your team. He also talked about his days in Paris.



- At that time, his team was developing a very good operating system. Murthy said that one Friday evening he made a big mistake while testing a program. This deleted the entire memory of the computer. He had 24 hours to fix everything, otherwise the project would be very late. He called his boss, Colin, who immediately came to help him. After 22 hours, Murthy fixed the system. Colin praised his hard work but did not mention his own help. He taught Murthy a very important leadership lesson: taking full responsibility for mistakes and sharing success with your team. Murthy said that these lessons are very important even today.

# In Bangladesh, Calls Grow To Change National Anthem Penned By Tagore, Official Reacts

Bangladesh's interim government has assured that it has no plans to change the country's national anthem days after a former armyman claimed that "Amar Sonar Bangla" was imposed by India in 1971 and reflects the country's colonial past.Addressing concerns about the Rabindranath Tagore-penned anthem, Bangladesh's Religious Affairs Adviser AFM Khalid Hossain said the Muhammad Yunus government "will not do anything to create controversy."On Friday, Bangladesh's leading cultural outfit Udichi Shilpigosthi organised an event where people sang the national anthem simultaneously across the country amid demands for changes to the anthem and flag. According to the Dhaka Tribune newspaper, the national flag was also hoisted during the program, and patriotic songs were performed alongside the anthem.

### National Anthem Row

The row over the anthem began after some critics argued that it does not align with the identity of an independent Bangladesh. Abdullahil



Amaan Azmi, the son of former Ameer of Bangladesh Jamaat-e-Islami Ghulam Azam, said the current national anthem is contrary to the country's existence which was liberated in 1971."It reflects the time of the Bengal partition and the merging of the two Bengals. How can an anthem created to unite the two Bengals become the national anthem of an independent Bangladesh? This anthem was imposed on us by India in 1971. There are many songs that could serve as a national anthem. The government should form a new commission to select a new national anthem," he told journalists at a press conference on Tuesday.The former brigadier general, who was previously disappeared and later released following the ouster of Prime Minister Sheikh Hasina, has called for a new anthem that better resonates with the nation's identity and values. He also argued for constitutional reforms to ensure that laws align with Islamic principles. Azmi's case received support on Bangladeshi social media, with some users suggesting alternative songs to replace the current anthem.

### 'What's stopping us'Hindu Minority

This controversy comes as the minority Hindu population faced vandalism of their businesses and properties, as well as the destruction of Hindu temples, during the student-led violence that erupted following the ouster of Hasina. After anti-government protests that peaked on August 5, Hasina resigned as prime minister and fled to India. The situation has drawn international attention, with various human rights organizations condemning the violence. The US government has also expressed concern over the attacks.

Dolby ATMOS

# సిద్ధు జాక్.. ఫుల్ జోష్‌లో..




టాలీవుడ్ యంగ్ హీరో సిద్ధు జొన్నలగడ్డకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఎల్బీడబ్ల్యూ, దాగుడుమూత దండాకోర్, గుంటూరు టాకీస్, కృష్ణ అండ్ హిజ్ లీల వంటి పలు సినిమాలు చేసిన సిద్ధు.. అనుకున్న స్థాయిలో గుర్తింపు సంపాదించుకోలేకపోయారు. కానీ డీజే టిల్లు మూవీతో ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చారు. స్టార్ బాయ్ గా మారి స్పెషల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్నారు. తన యాక్టింగ్ అండ్ డైలాగ్ డెలివరీతో ఆకట్టుకున్నారు.రీసెంట్ గా టిల్లు స్క్వేర్ తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు సిద్ధు. డీజే టిల్లుకు మించిన విజయం సాధించారు. సినీ ప్రియులను కూడా అంతే రీతిలో అలరించారు. టిల్లు స్క్వేర్ మంచి హిట్ కావడంతో టిల్లు క్యూబ్ ను అనౌన్స్ చేశారు. అందుకు సంబంధించిన వర్క్ కూడా స్టార్ట్ చేశారు. ప్రస్తుతం జాక్– కొంచెం క్రాక్ మూవీ చేస్తున్నారు. ఆ సినిమాకు ప్రముఖ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్నారు.సిద్ధుకు జోడీగా బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటిస్తుండగా.. SVCC బ్యానర్‌పై %దీ‌యాచీ% ప్రసాద్, బాపినీడు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న జాక్ మూవీ మేకర్స్.. తాజాగా స్పెషల్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ కు సంబంధించిన విషయాలను షేర్ చేసుకున్నారు. హైదరాబాద్ లో ప్రజెంట్ షూటింగ్ జరుగుతున్నట్లు తెలిపారు. ఆ తర్వాత నేపాల్ కు వెళ్లనున్నట్లు వెల్లడించారు.సెప్టెంబర్ 15వ తేదీ నుంచి నేపాల్ లో స్టార్ట్ కానున్న కొత్త షెడ్యూల్ తో 80 శాతం షూటింగ్ పూర్తి కానుందని మేకర్స్ తెలిపారు. ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతున్న షెడ్యూల్ లో సిద్ధు జొన్నలగడ్డ, ప్రకాష్ రాజ్, నరేష్, బ్రహ్మాజీ, వైష్ణవి చైతన్యపై ముఖ్య సన్నివేశాలు చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. త్వరలో మరిన్ని అప్డేట్స్ ఇవ్వనున్నట్లు చెప్పారు. సంగీత దర్శకుడు అచ్చు రాజమణి మ్యూజికల్ వర్క్ ను పూర్తి చేస్తున్నట్లు తెలుస్తోంది.అయితే సిద్ధు, భాస్కర్ కాంబోలో మూవీ అనౌన్స్మెంట్ వచ్చినప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి. మేకర్స్ విడుదల చేసిన ఫస్ట్ లుక్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొత్త జానర్ లో తెరకెక్కుతున్న జాక్ మూవీ మంచి ఎంటర్టైనర్ గా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ఆడియన్స్ కు క్రేజీ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నట్లు సమాచారం. మరి జాక్ మూవీ ఎప్పుడు రిలీజ్ అవుతుందో.. ఎలాంటి విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

# ఆలస్యంలో మోక్షజ్ఞ రికార్డ్.. వర్మకు పెద్ద ఛాలెంజే!



నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ.. సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. హనుమాన్ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షు డెబ్యూ మూవీ చేయనున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ నుంచి రెండో ప్రాజెక్ట్ గా రానున్న మోక్షజ్ఞ తొలి సినిమాను ఎస్ఎల్‌వీ బ్యానర్ పై సుధాకర్ చెరుకూరి, తేజస్విని నందమూరి సంయుక్తంగా నిర్మించనున్నారు.అయితే ఇదంతా బాగానే ఉన్నా.. తెర వెనుక జరిగిన విషయాలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. చెప్పాలంటే మోక్షు సినీ ఎంట్రీ అదిగో.. ఇదిగో అంటూ ఇప్పుడు జరిగింది. అభిమానులను ప్రతిసారి ఊరించి ఉసూరుమనిపించారు. కానీ బాలయ్య మాత్రం బ్యాక్ గ్రౌండ్ వర్క్ ను ఎప్పుడో స్టార్ చేసేశారు. ఎనిమిదేళ్ల క్రితం నుంచే తన కుమారుడి ఎంట్రీ కోసం ఆలోచిస్తున్నారు. స్టోరీ అండ్ డైరెక్టర్ కోసం అనేక చర్చలు జరిపారు.ఏదేమైనా ఫైనల్ గా 30వ ఏడాదిలో సినీ ఎంట్రీ ఇస్తున్నారు మోక్షు. అయితే సినీ ఇండస్ట్రీలో ఇప్పటికే ఎందరో వారసులు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఒక బిగ్ ఫ్యామిలీ నుంచి చాలా ఆలస్యంగా ఎంట్రీ ఇచ్చిన హీరో మాత్రం మోక్షజ్ఞ అనే చెప్పాలి. నందమూరి ఫ్యామిలీ నుంచి కూడా ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, తారకరత్న సహా అందరూ రెండు పదుల వయసులోనే సినీ ఇండస్ట్రీలోకి వచ్చేశారు. కానీ మోక్షజ్ఞ.. లేట్ బట్ నాట్ లీస్ట్.. అంటూ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.ఏజ్ 30 అయినా.. మోక్షు లుక్స్ మాత్రం పాతికేళ్ల కుర్రాడు తరహాలోనే ఉన్నాయి. రెండేళ్ల క్రితం లావుగా ఉన్న మోక్షజ్ఞ ఇప్పుడు చాలా చాలా చేంజ్ అయ్యారు. చెప్పాలంటే బాగా సన్నబడ్డారు. అందుకు బాలయ్య అనేక జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పర్సనల్ ట్రైనర్ తో పాటు యాక్టింగ్, ఇతర విభాగాల్లో మోక్షును రాటు తేల్చేందుకు స్పెషల్ టీమ్‌ను బాలయ్య రంగంలోకి దించారని జోరుగా టాక్ వినిపిస్తోంది.అయితే మోక్షజ్ఞ డెబ్యూ మూవీ డైరెక్టర్ గా ఎందరి పేర్లో వినపడ్డాయి. వినాయక్, బోయపాటి శీను, అనిల్ రావిపూడిలో ఒకరితో మోక్షు ఫస్ట్ సినిమా చేయనున్నారని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఓపెన్ గా చెప్పాలంటే.. అప్పటికి ప్రశాంత్ వర్మ తొలి సినిమా రిలీజ్ కూడా కాకపోయి ఉంటుంది. అయితే అన్ స్టాపబుల్ షో కోసం ప్రశాంత్ వర్మ వర్క్ చేశారు. అప్పుడు బాలయ్యకు ప్రశాంత్ వర్మ ఓ స్టోరీ లైన్ చెప్పగా.. అది నచ్చేసిందట.ఆ తర్వాత హనుమాన్ మూవీ వచ్చింది. దీంతో ప్రశాంత్ వర్మపై నమ్మకంతో బాలయ్య కుమారుడిని ఆయన చేతిలో పెట్టారట. కానీ ఇప్పుడు వర్మకు కెరీర్ లో అతిపెద్ద ఛాలెంజ్ ఇదే. హనుమాన్ తో నేషనల్ వైడ్ గా క్రేజ్ సంపాదించుకున్న ఆయన.. ఇప్పుడు బాలయ్య వారసుడిని ఓ రేంజ్ లో ప్రెజెంట్ చేయాలి. ప్రతి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. లేకుంటే కామెంట్స్ వచ్చేస్తాయి. కాబట్టి మోక్షజ్ఞ డెబ్యూ మూవీ.. ప్రశాంత్ వర్మకు పెద్ద భారమే. మరేం చేస్తారో చూడాలి.

# దేవర ట్రైలర్ లాంచ్... ఎక్కడంటే?





యంగ్ టైగర్ ఎన్టీఆర్ నుంచి రాబోతున్న మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ దేవర సినిమా సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గా రిలీజ్ కాబోతోంది. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాపై దేశ వ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఇప్పటికే ఈ సినిమా కోసం అనిరుద్ రవిచందర్ కంపోజ్ చేసిన సాంగ్స్ ప్రేక్షకుల ముందుకొచ్చాయి. మూడు సాంగ్స్ రిలీజ్ కాగా వాటన్నింటికి అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. దీంతో సినిమాపైన అంచనాలు పెరిగాయి. రిలీజ్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈ మూవీ ప్రమోషన్స్ ని షురూ చేసే పనిలో చిత్ర యూనిట్ ఉంది. ట్రైలర్ రిలీజ్ తో ప్రమోషన్స్ ని మొదలు పెట్టబోతున్నారంట. సెప్టెంబర్ 10న దేవర మూవీ ట్రైలర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారని టాక్ వినిపిస్తోంది. ముంబైలో ఈ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ జరగబోతోందంట. భారీ ఎత్తున ఈ ఈవెంట్ ని నిర్వహించబోతున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ ఈవెంట్ లో ఎన్టీఆర్ తో పాటు జాన్వీ కపూర్, సైఫ్ అలీఖాన్ పాల్గొంటారంట. అలాగే కీలక యాక్టర్స్, టెక్నీషియన్స్ కూడా అటెండ్ కాబోతున్నారని తెలుస్తోంది. ట్రైలర్ రిలీజ్ సందర్భంగానే మీడియా మీట్ కూడా నిర్వహించే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ఇక మూవీ ట్రైలర్ 2 నిమిషాల 45 సెకండ్స్ నిడివితో ఉంటుందంట. అదిరిపోయే రేంజ్ లో ట్రైలర్ ని ఇప్పటికే కొరటాల రెడీ చేసినట్లు ఇండస్ట్రీ వర్గాల మాట.ఆర్ఆర్ఆర్ లాంటి బ్లాక్ బస్టర్ తర్వాత వస్తోన్న సినిమా కావడంతో ఎన్టీఆర్ మీద దేవర సినిమాపై హెవీ ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి. అందుకు తగ్గట్లుగానే 350–400 కోట్ల మధ్యలో బిజినెస్ జరిగిందంట. మొదటి రోజు ఈ సినిమాకి భారీ ఓపెనింగ్స్ రావడం గ్యారెంటీ అనే మాట వినిపిస్తోంది. ఇదిలా ఉంటే నార్త్ అమెరికాలో దేవర మూవీకి అడ్వాన్స్ బుకింగ్స్ ఇప్పటికే ప్రారంభించారంట. స్పెషల్ ప్రీమియర్స్ షోలకి బుకింగ్స్ జరుగుతున్నాయంట. ఈ సినిమాకి అత్యంత వేగంగా 15000 టికెట్లు నార్త్ అమెరికాలో బుక్ అయ్యాయంట. ఇప్పటి వరకు ఇంత వేగంగా ఏ ఇండియన్ సినిమాకి టికెట్స్ బుక్ కాలేదని ట్రేడ్ వర్గాలు అంటున్నాయి. ట్రైలర్ రిలీజ్ తర్వాత అడ్వాన్స్ బుకింగ్స్ పరంగా మరింత జోరు పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అదే జరిగితే మొదటి రోజు దేవర మూవీ వరల్డ్ వైడ్ గా 100–150 కోట్ల మధ్యలో గ్రాస్ కలెక్షన్స్ ని అందుకునే ఛాన్స్ ఉంటుందని భావిస్తున్నారు.

# కేరళలో దేవరకొండ పోరాటం!



విజయ్ దేవరకొండ కథానాయకుడిగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ పాన్ ఇండియా చిత్రం తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో విజయ్ కి జోడీగా భాగ్య శ్రీ భోర్సే నటిస్తోంది. ఇప్పటికే కొద్ది భాగం షూటింగ్ పూర్తి చేసుకుంది. తాజాగా కొత్త షెడ్యూల్ ఈనెల ద్వితియార్ధం నుంచి కేరళలో మొదలవుతుంది. దాదాపు నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ అక్కడే ఉంటుందని సమాచారం.ఇందులో పోరాట సన్నివేశాలతో పాటు పాటల చిత్రీకరణ కూడా ఉంటుందని చిత్ర వర్గాల సమాచారం. అలాగే అక్టోబర్ నెలఖరుకల్లా షూటింగ్ మొత్తం పూర్తి చేయాలన్నది యూనిట్ టార్గెట్ గా పెట్టుకుందిట. ఎట్టిపరిస్థితుల్లో దసరా సందర్భంగా టైటిల్ కూడా ప్రకటించాలని మేకర్స్ భావిస్తున్నారుట. అంటే అందుకు నెల రోజులు సమయం ఉంది. ఈ లోగా టైటిల్ పై యూనిట్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.తాజాగా ఈ సినిమా స్టోరీ లైన్ కూడా లీకవుతుంది. ఇదొక స్పై థ్రిల్లర్ చిత్రంగా ప్రచారంలో వస్తోంది. ఇందులో విజయ్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇంతవరకూ గౌతమ్ తీసిన రెండు సినిమాలు మంచి విజయం సాధించిన సంగతి తెలిసిందే. మళ్లీ రావా, జెర్సీ సినిమాలతో తనదైన సెన్సిబిలిటీ హైలైట్ అయింది.రెండు సినిమాలకు ప్రేక్షకులకు ఎంతగానో కనెక్ట్ అయ్యారు. రెండింటిలోనూ ఎమోషన్ హైలైట్. అయితే విజయ్ సినిమా స్పై జానర్ కావడంతో ఎమోషన్ ఎంతవరకూ క్యారీ అవుతుందన్నది చూడాలి. స్పై సినిమాలు ఇంతవరకూ గౌతమ్ కూడా టచ్ చేయలేదు. ఆ రకంగా ఈ జానర్ లో ఇదే తొలి సినిమా.

# హనీరోజ్ నిర్మాణ సంస్థలో హీరోలెవరో?



'వీరసింహారెడ్డి'తో టాలీవుడ్ లో పాపులర్ అయిన హాట్ బ్యూటీ హనీరోజ్ గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు నటిగా చాలా సీనియర్ . వివిధ భాషల్లో చాలా సినిమాలు చేసింది. తెలుగులో కెరీర్ ఆరంభంలోనే ఎంట్రీ ఇచ్చింది. కానీ బాలయ్య సినిమాతోనే అమ్మడు ఎక్కువగా పాపులర్ అయింది. తెలుగు యువతలో ప్రత్యేకమైన క్రేజ్ ని దక్కించుకుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా అవకాశాలు బాగానే వస్తున్నాయి.సౌత్ లో ఎక్కువగా సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు సొంత నిర్మాణ సంస్థను స్థాపించింది. హనీ రోజ్ వర్గీస్ ప్రొడక్షన్ పేరుతో బ్యానర్ స్థాపించింది. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. దానికి సంబంధించిన లోగోనూ కూడా మార్కెట్ లోకి వదిలింది. 'సినిమా అనేది చాలా మంది కల. ఒక విజన్..వెంచర్..అదోక ఫాంటసీ. అదోక జీవిత కోరిక.సినిమా రంగంలో దాదాపు 20ఏళ్లగా ఉన్నాను. దీన్ని నేను ఓ వరంలా భావిస్తున్నాను. నా యవ్వనం, జీవితం, చదువు, స్నేహం ఇలా అన్నింటిలోనూ సినిమానే పెద్ద పాత్ర పోషించడం నా కర్తవ్యంగా భావించాను. అభిమానుల నుంచి మంచి ఆదరణ దక్కడంతోనే నేను ఈస్థాయిలో ఉన్నాను. ఈ ప్రేమ ఎప్పటికీ కొనసాగుతుందని ఆశిస్తున్నాను' అని తెలిపింది.అయితే తొలి సినిమా మాత్రం ఏహీరోతో అన్నది మాత్రం ఇంకా చెప్పలేదు. నటిగా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారడం అంటే అంత ఈజీ కాదు. అందులోనూ ఇండస్ట్రీలో బ్యాకప్ లేకుండా ఇంతవరకూ రావడం అంటే ఆషామాషీ . ఎంతో కృషీ, పట్టుదల ఉంటే మాత్రమే సాధ్యం. ఆరకంగా ఇండస్ట్రీలో హనీరోజు ఎదిగిన వైనం మాత్రం నవతారానికి మంచి స్ఫూర్తి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కుబేర.. కమ్ముల కంటెంట్ పోస్టర్




ప్రతిష్టాత్మక దర్శకుడు శేఖర్ కమ్ముల రూపొందిస్తున్న పాన్ ఇండియా సినిమా కుబేర సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నేషనల్ అవార్డు విన్నర్ ధనుష్, కింగ్ నాగార్జున ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. రష్మిక మందన్న కూడా ఇందులో ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. ఈ ప్రాజెక్ట్ నుంచి ఇప్పటివరకు విడుదలైన పోస్టర్స్ కూడా ప్రేక్షకులలో మంచి ఆసక్తిని బాగా పెంచాయి.కాగా, వినాయక చవితి సందర్భంగా చిత్ర బృందం ధనుష్, నాగార్జున ఉన్న కొత్త పోస్టర్‌ను విడుదల చేస్తూ శుభాకాంక్షలు తెలిపింది. ఈ పోస్టర్‌లో ధనుష్, నాగార్జున పాత్రల మధ్య ఉన్న విభిన్నతలు స్పష్టంగా చూపించబడ్డాయి. ధనుష్ పాత్ర ఒక క్లిష్ట పరిస్థితిలో ఉన్నట్లు కనిపిస్తుండగా, అతని వేషధారణ చాలా గందరగోళంగా ఉంది.పెద్ద గడ్డం, జుట్టు పూర్తిగా ఒక బిచ్చగాడిగా ఉంటూ, అతని పాత్ర కష్టాల్లో నిండి ఉన్న వ్యక్తిని సూచిస్తుంది. మరొకవైపు నాగార్జున పాత్రకు పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది. సూటు ధరించి, సంపన్నమైన లుక్ తో నాగార్జున పాత్ర ఒక పవర్ఫుల్ వ్యక్తిగా కనిపిస్తున్నాడు. ఈ రెండు పాత్రల భిన్నతలు సినిమాలోని కంటెంట్‌ను మరో కోణంలో చూపిస్తున్నాయి.ఇదివరకే పాత్రలకు సంబంధించిన టీజర్స్ ను కూడా విడుదల చేశారు. వాటికి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ సినిమా ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. జిమ్ సార్ఫ్ కూడా సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ, అమిగోస్ క్రియేషన్స్ పతాకాలపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు నిర్మిస్తున్నారు.కుబేర సినిమాను పాన్ ఇండియా రేంజ్ కు తగ్గట్టుగా విభిన్నమైన భాషల్లో తెరకెక్కిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమాను గ్రాండ్ గా విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. దర్శకుడు శేఖర్ కమ్ముల తన ప్రొఫెషనల్ టచ్‌తో ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకెళ్తున్నారు. వినాయక చవితి సందర్భంగా విడుదలైన పోస్టర్ ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించింది. మరి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి. వచ్చే ఏడాది సినిమాను విడుదల చేయాలని ఆలోచిస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com